స్వామి వివేకానంద

ధీరులూ, సమర్థులైన కార్యసాధకులకే అదృష్టం అనుకూలిస్తుంది. దిగంతాలను తాకే వీరోచితమైన ధైర్యోత్సాహాలతో ప్రయత్నిస్తూ కడదాకా వేచి ఉండేవారే అద్భుతాలను సుసాధ్యం చేయగలరు.



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 265 | మంగళవారం 17 మార్చి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్...

### - అధ్యక్షుడు వాడే విమానం పేల్చివేత



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఇరాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్రయంలో ఇరాన్ అగ్ర నాయకత్వం ఉపయోగించే ఒక కీలక విమానాన్ని ధ్వంసం, పలు సైనిక స్థావరాలను చేసినట్లు సోమవారం ప్రకటించింది. ఈ దాడితో ఇరాన్, దాని మిత్రపక్షాల మధ్య సమన్వయం దెబ్బతింటుందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది. ఇరాన్ సైనిక - మిగతా 2లో..

## క్షేమంగా ముంద్రా పోర్టుకు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్ 'శివాలిక్'

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, భారత్‌కు ఇంధన సరఫరా విషయంలో భారీ ఊరట లభించింది. ఖతార్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ)తో బయలుదేరిన 'శివాలిక్' అనే భారత నౌక, అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని దాటి సోమవారం సాయంత్రం 5 గంటలకు గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. - మిగతా 2లో..

## వంటగ్యాస్‌పై భగ్గుమన్న ప్రతిపక్షం

- కొరతకు ప్రభుత్వమే కారణం
- ప్రజలు తీవ్రంగా నష్టపోయారు
- ముందస్తు ప్రణాళిక ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు
- రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే విమర్శలు
- ప్రజల వద్దకు వెళ్తే సంక్షోభం లోతు అర్థమవుతుంది : సీపీఐ(ఎం) రాజ్యసభాపక్షనేత జాన్ బ్రిట్టాస్

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం



దేశంలో నెలకొన్న వంటగ్యాస్ సంక్షోభంపై ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో ఆందోళన చేపట్టాయి. సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. సోమవారం రాజ్యసభలోని జీరో అవర్‌లో వంటగ్యాస్ సంక్షోభంపై దుమారం రేగింది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ... ఒకవైపు వంటగ్యాస్ కొరతలేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అన్నారు. గల్ఫ్ యుద్ధం, హార్ముజ్ జలసంధి దిగ్బంధనం వల్ల ఏర్పడిన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గ్యాస్ సమస్య మధ్యతరగతి, రెస్టారెంట్లు, హాస్టళ్లు, వాణిజ్య వినియోగదారులను ప్రభావితం చేస్తోందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎల్పీజీ లభ్యత, ధర స్థిరత్వం తీవ్రమైన సమస్యలుగా మారాయనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని చెప్పారు. ప్రభుత్వం చెబుతున్న వాదనలు తప్పు అని వాస్తవాలు రుజువు చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

హార్ముజ్ జలసంధి దిగ్బంధనంతో తలెత్తిన ఇంధన సంక్షోభాన్ని ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేదని ఖర్గే విమర్శించారు. దేశవ్యాప్తంగా వంటగ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరతకు కేంద్రమే కారణమని అన్నారు. మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభంతో దేశంలో రెస్టారెంట్లు, హాస్టళ్లు, కమ్యూనిటీ కిచెన్‌లను మూసివేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. మరోవైపు వంటగ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు అమ్ముతున్నారని వివరించారు. దేశంలో 60 శాతం వంటగ్యాస్ దిగుమతి అవుతుందనీ, ఇందులో - మిగతా 2లో..

## రాయ్‌పూర్-విశాఖపట్నం భూ కుంభకోణం..

### - రూ.23 కోట్లు అటాచ్ చేసిన ఈడీ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

భారత్‌మాల పరియోజన కింద చేపట్టిన రాయ్‌పూర్-విశాఖపట్నం జాతీయ రహదారి నిర్మాణంలో జరిగిన భారీ భూసేకరణ కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక చర్యలు తీసుకుంది. ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న రూ. 23.35 కోట్ల విలువైన చర, స్థిరాస్తులను అటాచ్ చేసినట్లు సోమవారం ప్రకటించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) నిబంధనల కింద ఈ చర్యలు తీసుకున్నట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ ఆర్థిక నేరాల విభాగం/ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తులో భూమి బ్రోకర్లు, ప్రైవేట్ వ్యక్తులు, కొందరు ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై నేరపూరిత కుట్రకు - మిగతా 2లో..



## అసెంబ్లీ ఆవరణలో కొలువుదీరిన తెలంగాణ తల్లి

### - ఆవిష్కరించిన గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా
### - పాల్గొన్న సీఎం, స్పీకర్, మండలి చైర్మెన్, మంత్రులు

హైదరాబాద్- సూర్య వాస్తవం

అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన శాసన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శాసనసభ బడ్జెట్ - మిగతా 2లో..

## ముస్లింల అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

### - ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు

అమరావతి - సూర్య వాస్తవం




విజయవాడలో సోమవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పేదలకు సాయం చేయడమే ఖురాన్ ప్రవచించిన గొప్ప సూక్తి అని, మహ్మద్ ప్రవక్త బోధనలను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తున్నామని అన్నారు. - మిగతా 2లో..

## రాష్ట్రంలో ఎల్పీజీ విషయంలో ప్రజలకు ఆందోళన వద్దు

### - సీఎం చంద్రబాబు

అమరావతి - సూర్య వాస్తవం



ఇరాన్ యుద్ధ ప్రభావం నేపథ్యంలో రాష్ట్రంలో వంటగ్యాస్ (ఎల్పీజీ) సరఫరా, నిల్వల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అమరావతి నుంచి ఆర్టీజీఎస్ ద్వారా వివిధ గ్యాస్ సరఫరా కంపెనీల ప్రతినిధులు, ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎల్పీజీ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు.

ప్రస్తుతం రాష్ట్రంలో బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్‌లకు చెందిన 1,154 ఏజెన్సీల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతోందని, 17,209 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక - మిగతా 2లో..



## సీఎం రేవంత్ రెడ్డితో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

హైదరాబాద్- సూర్య వాస్తవం

ప్రముఖ ఆర్థికవేత్త సుబ్రమణియన్ ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశంలో ఉన్నారు. అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ లో జరిగిన ఈ భేటీలో సీఎం ఆయనతో పలు అంశాలపై చర్చించారు. విద్యుత్‌రంగంలో ఖర్చుల నమూనా , స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ విభాగంలో నమూనా మూల్యాంకనం, జీఎస్టీలో పన్నుల అంచనా తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు సుబ్రమణియన్ పలు కీలక సూచనలు చేసినట్టు సమాచారం


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ముస్లింల అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాల్లో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో మైనారిటీల సంక్షేమానికి అనేక పథకాలు అందించామని చంద్రబాబు వివరించారు. ఎన్టీఆర్ భరోసా కింద 4.38 లక్షల మంది ముస్లింలకు ఏటా రూ.3,511 కోట్లు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, 4.5 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' అందిస్తున్నామని, 19,215 మందికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల కింద రూ.240 కోట్లు, దీపం పథకం ద్వారా 6.20 లక్షల కుటుంబాలకు రూ.158 కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. 33,275 మందికి ఆర్థిక చేయూత కింద రూ.193 కోట్లు అందించామని చెప్పారు.

ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనాన్ని రూ.5 వేలు, రూ.10 వేలకు పెంచి రూ.180 కోట్లు అందించామని, బకాయిలుగా ఉన్న రూ.45 కోట్లను కూడా విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అర్హులైన ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమించనున్నామని, వివాహ లైసెన్స్ గడువును 3 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచుతున్నామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచే 347 మంది హజ్ యాత్రకు వెళ్లేలా ఏర్పాట్లు పూర్తిచేశామని గుర్తుచేశారు. గత పాలకులు జీవో 47 ద్వారా వక్ఫ్ బోర్డును వివాదాల్లోకి నెట్టారని చంద్రబాబు విమర్శించారు. తమ ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేసి, బోర్డుకు ఎన్నికలు నిర్వహించిందని, సుమారు 1500 వక్ఫ్ ఆస్తులపై సర్వే పూర్తి చేశామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను కాపాడి, వాటి ఫలాలను ముస్లింల సంక్షేమానికే వినియోగిస్తామని భరోసా ఇచ్చారు. నూర్ బాషా ఫెడరేషన్‌ను దూదేకుల ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్‌గా మార్చి రూ.100 కోట్లు కేటాయించామన్నారు. మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ, గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.5,434 కోట్ల నుంచి ఈసారి రూ.6,090 కోట్లకు పెంచామని వెల్లడించారు. గత ప్రభుత్వం ఉర్దూ అకాడమీకి కేవలం రూ.1 లక్ష ఇస్తే, తాము రూ.7 కోట్లు మంజూరు చేశామన్నారు. ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించామని, కడప, విజయవాడ నగరాల్లో హజ్ హౌస్‌ల నిర్మాణం త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్...

(మొదటిపేజీ తరువాయి)

సామర్థ్యాన్ని పరిమితం చేయడమే లక్ష్యంగా ఈ దాడి జరిపినట్లు తెలిపింది. ఐడీఎఫ్ ప్రకటన ప్రకారం, ధ్వంసమైన విమానం ఎయిర్‌బస్ ఏ340. దీనిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, గతంలో సుప్రీం లీడర్ అలీ ఖమేనీ వంటి అగ్ర నాయకులు దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ఉపయోగించేవారు. టెహ్రాన్‌లోని ఈ విమానాశ్రయంలో దేశీయ విమానాలతో పాటు ఇరాన్ వైమానిక దళానికి చెందిన సైనిక స్థావరాలు కూడా ఉన్నాయి. ఇదే సమయంలో టెహ్రాన్, షిరాజ్, తబ్రిజ్ వంటి ఇతర నగరాల్లోని మౌలిక సదుపాయాలపై కూడా దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. మరోవైపు, హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచే విషయంలో అమెరికాకు మిత్రదేశాలు సాయం చేయకపోతే నాటో భవిష్యత్తు 'చాలా దారుణంగా' ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం, ఆదివారం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధి ద్వారా యూరప్ దేశాలు ఎక్కువగా లబ్ధి పొందుతున్నాయని, కాబట్టి అక్కడి భద్రతకు వాళ్లు కూడా బాధ్యత వహించాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ విషయంలో అమెరికా గతంలో యూరప్‌కు సాయం చేసిందని, ఇప్పుడు వారు తమకు సాయం చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన వాదించారు.

## క్షేమంగా ముంద్రా పోర్టుకు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్ 'శివాలిక్'

(మొదటిపేజీ తరువాయి)

ఈ నౌకలో సుమారు 45,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన 'శివాలిక్', 'నందా దేవి' అనే రెండు నౌకలు కలిపి మొత్తం 92,700 మెట్రిక్ టన్నుల ఎల్పీజీని భారత్‌కు తీసుకువస్తున్నాయి. శివాలిక్ ఇప్పటికే తీరానికి చేరుకోగా, 'నందా దేవి' అనే మరో ట్యాంకర్ రేపు ఉదయం గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు రానుంది. ఈ విషయాన్ని కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ కుమార్ సిన్హా ధృవీకరించారు. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని సిన్హా స్పష్టం చేశారు. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధికి పశ్చిమాన 22 భారత నౌకలు ఉన్నాయని, వాటిలో 611 మంది సిబ్బంది ఉన్నారని తెలిపారు. వీటితో పాటు, యూఏఈ నుంచి సుమారు 81,000 టన్నుల ముడిచమురుతో వస్తున్న 'జగ్ లాడ్కీ' నౌక కూడా ముంద్రా పోర్టుకు వస్తోందని, ఆ నౌకలోని సిబ్బంది కూడా క్షేమంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ప్రపంచంలోని చమురు, గ్యాస్ ఎగుమతుల్లో దాదాపు 20 శాతం హోర్ముజ్ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతల నేపథ్యంలో, అధికారులు నౌకల కదలికలను నిశితంగా గమనిస్తూ, షిప్పింగ్ లైన్లకు అవసరమైన మద్దతును అందిస్తున్నారు.

## అసెంబ్లీ ఆవరణలో కొలువుదీరిన తెలంగాణ తల్లి

(మొదటిపేజీ తరువాయి)

సమావేశాల మొదటి రోజు ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...ఇది రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. అంతకుముందు అసెంబ్లీ ఆవరణలోని మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర నేతలు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దనసరి అనసూయ సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్‌పై భగ్గుమన్న ప్రతిపక్షం

(మొదటిపేజీ తరువాయి)

90 శాతం హోర్ముజ్ జలసంధి ద్వారా జరుగుతుందని తెలిపారు. ఎల్పీజీ సరఫరాపై కేంద్రం ముందస్తు ప్రణాళిక వేసుకుని ఉంటే, ఈ పరిస్థితి తలెత్తేది కాదని ఆయన అన్నారు. ఖర్గే ఎరువుల సరఫరా కొరతను కూడా ఎత్తిచూపారు. అలాగే సిలిండర్ కోసం వెయిటింగ్ సమయాన్ని కూడా 21-25 రోజులకు పెంచారనీ, ఇది బ్లాక్ మార్కెటింగ్‌కు దారితీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంక్షోభం ప్రభుత్వ పేలవమైన ప్రణాళికకు నిదర్శనమని అన్నారు. ఇది విదేశాంగ విధానంపై కూడా ప్రశ్నలను లేవనెత్తుతుందని ఖర్గే ఆరోపించారు.

ఒక సరైన ప్రణాళిక లేకపోవడంపై ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. కేంద్ర పెట్రోలియం మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి దేశంలో ఎల్పీజీ సరఫరాపై తప్పుడు సమాచారం ఇస్తున్నారని విమర్శించారు. అయితే ఖర్గే విమర్శలతో సభలో వేడి రాజుకుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, సభా నాయకుడు జెపి నడ్డా స్పందించారు. జీరో అవర్‌లో సభ్యులు ప్రజా సమస్యలపై లేవనెత్తాల్సిన అవసరం ఉందని, చైర్ జోక్యం చేసుకోవాలని నడ్డా కోరారు. సభలో తీవ్రమైన అంశాలపై చర్చలు జరుగుతున్నప్పుడు వాటిపై శ్రద్ధపెట్టకుండా ప్రతిపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నాయని ఆరోపించారు. అయితే ప్రతిపక్షాలు ఏమాత్రమూ వెనక్కి తగ్గకుండా వంటగ్యాస్ సంక్షోభం విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడిని కొనసాగించాయి. ప్రతిపక్షాల ఆందోళన కొనసాగుతుండగానే చైర్మెన్ సిపి రాధాకృష్ణన్ ముగించాలని ఖర్గేను కోరారు. మళ్లీ జెపి నడ్డా మాట్లాడటం ప్రారంభించారు. ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగారు. క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని అన్నారు. అంతేకాదు.. అసలు ఈ సంక్షోభం దేశం వల్ల కాదని, ప్రపంచ వ్యాప్తంగా కారణాల వల్లే తలెత్తిందని వివరించారు.

### ప్రజల వద్దకు వెళ్తే సంక్షోభం లోతు అర్థమవుతుంది: జాన్ బ్రిట్టాస్

ఎల్పీజీ సంక్షోభం లేదని చెప్పుకుంటున్న పెట్రోలియం మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి, సహాయ మంత్రి సురేశ్ గోపిలను సీపీఐ(ఎం) రాజ్యసభ పక్షనేత జాన్ బ్రిట్టాస్ ఎద్దేవా చేశారు. వారు ప్రత్యేక విమానం అద్దెకు తీసుకుని దేశవ్యాప్తంగా ప్రయాణిస్తే, సంక్షోభం లోతు అర్థమవుతుందని అన్నారు. "పలు రాష్ట్రాల్లో చాలా రెస్టారెంట్లు మూసివేయబడ్డాయి. కేరళలో కళాశాలలు, ఆస్పత్రులు కూడా క్లోజ్ అయ్యాయి. క్యాంటీన్లు లేకుండా ముందుకు సాగడం అసాధ్యమైన పరిస్థితిలో మూసివేత అనివార్యమైంది.

సురేశ్ గోపి సినిమా డైలాగ్‌లు పునరావృతం చేయడం వల్ల ఈ సంక్షోభం పరిష్కారం కాదు. దేశంలో కోవిడ్ కాలంలో జరిగినటువంటి సంక్షోభం తలెత్తింది. పాత్రలతో చప్పుళ్లు కొట్టడం ద్వారా ఈ సంక్షోభాన్ని అధిగమించలేము.

రెండు ఎల్పీజీ ఓడలు రావడాన్ని ప్రభుత్వ వర్గాలు పెద్ద విషయంగా చిత్రీకరిస్తున్నాయి. అయితే, రెండు రోజుల వినియోగానికి మూడు ఎల్పీజీ ఓడలు అవసరమని గణాంకాలు చూపిస్తున్నాయి. దేశంలో తగినంత ఎల్పీజీ నిల్వలు లేకపోవడంతో పాటు, బ్లాక్ మార్కెటింగ్ విస్తృతంగా ఉంది. ఎల్పీజీ సంక్షోభం ఇతర రంగాలలో కూడా తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుంది" అని జాన్ బ్రిట్టాస్ హెచ్చరించారు.

## రామాయపట్నం నుంచి కడపకు రైల్వే లైన్..

### - కేంద్రం ఓకే చెప్పిందన్న సీఎం చంద్రబాబు

**అమరావతి - సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలకమైన ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై సచివాలయంలో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులలో కార్గో కార్యకలాపాలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ మూడు పోర్టుల ద్వారా పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకల నుంచి సరుకు రవాణా జరిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) రిఫైనరీ ఏర్పాటు తర్వాత రామాయపట్నం పోర్టు ఒక ప్రధాన కంటైనర్, బల్క్ కార్గో కేంద్రంగా మారుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. రామాయపట్నం నుంచి కడప స్టీల్ ప్లాంట్ వరకు ప్రత్యేక రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు. పోర్టులకు సమీపంలో పోర్టు టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడం ద్వారా వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతాయని, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కూడా అపార అవకాశాలు ఉన్నాయని సీఎం దిశానిర్దేశం చేశారు. రెండో దశలో చేపడుతున్న బుడిగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులను కూడా వేగ వంతం చేయాలని ఆదేశించారు.



భవిష్యత్తులో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా చూడటమే లక్ష్యమని, తద్వారా ఏపీ ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణంతో అక్కడి ఓడరేవులు ఇబ్బందుల్లో ఉన్నాయని, ఈ తరుణంలో భారత్‌లోని తూర్పు తీర పోర్టులే సురక్షితమన్న భావన బలపడుతోందని సీఎం అన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, ఏపీ పోర్టులను కార్గో రవాణాలో గేమ్ ఛేంజర్‌గా మార్చాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఓ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎల్పీజీ విషయంలో ప్రజలకు ఆందోళన వద్దు

(మొదటిపేజీ తరువాయి)

అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్యాస్ డెలివరీ సమయంలో సిలిండర్ల దుర్వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని, వినియోగదారులకు సకాలంలో సిలిండర్లు అందేలా చూడాలని స్పష్టం చేశారు. సిలిండర్ సరఫరా సమయాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావాలని సూచించారు. అన్న క్యాంటీన్ల కిచెన్లకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలపగా.. ఆసుపత్రులు, పాఠశాలలు, దేవాలయాల్లో రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎల్పీజీ వినియోగాన్ని తగ్గించే దిశగా హోటళ్ల అసోసియేషన్లతో సంప్రదింపులు జరపాలని సూచించారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు కేంద్రం నుంచి అదనపు ఎల్పీజీ కేటాయింపులు జరగనున్నట్లు అధికారులు వెల్లడించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఎల్పీజీకి ప్రత్యామ్నాయంగా పైప్‌లైన్ గ్యాస్, ఇండక్షన్ స్టవ్‌ల వాడకాన్ని ప్రోత్సహించే అంశాన్ని పరిశీలించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇకపై రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, బుకింగ్‌లు, సరఫరాపై ప్రతిరోజూ పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

## రాయ్‌పూర్-విశాఖపట్నం భూ కుంభకోణం..

(మొదటిపేజీ తరువాయి)

విభజించినట్లు చూపించారు. తద్వారా భూమికి చెల్లించాల్సిన పరిహారాన్ని కృత్రిమంగా పెంచారు. ఈ కుట్రలో ప్రధాన నిందితుడైన హర్మీత్ సింగ్ ఖనుజా, అతని అనుచరులు రైతులతో మాట్లాడి, వారి నుంచి అఫిడవిట్లు, ఖాళీ చెక్కులు, ఇతర పత్రాలపై సంతకాలు తీసుకున్నారు. అనంతరం రైతుల పేర్లతో కొత్త బ్యాంకు ఖాతాలు తెరిపించి, పెంచిన పరిహారం మొత్తాన్ని ఆ ఖాతాల్లో జమ చేశారు. తర్వాత, ముందే తీసుకున్న ఖాళీ చెక్కులను ఉపయోగించి, అదనపు పరిహారం మొత్తాన్ని తమ వ్యక్తిగత, అనుబంధ ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. రైతులకు మాత్రం వాస్తవంగా రావలసిన పరిహారం లేదా కొద్దిగా ఎక్కువ మొత్తం ఇచ్చి మోసం చేశారు. ఈ పద్ధతిలో నిందితులు మొత్తం రూ.27.05 కోట్లు పక్కదారి పట్టించినట్లు దర్యాప్తులో తేలింది. ఇందులో రూ.23.35 కోట్ల మేర నిధులను గుర్తించి, వాటితో కూడబెట్టిన ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసినట్లు ఈడీ తన ప్రకటనలో వివరించింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.



## డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

### - ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షులు రమణ

**అనంతపురం - సూర్య వాస్తవం :** అనంతపురం పట్టణంలోని రమణ కొట్టాల డ్రైనేజీ సమస్యను పరిష్కరించా లని కోరుతూ సోమవారం నాడు ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షులు యు. రమణ స్థానిక కలెక్టర్ కార్యాలయం లో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... గత 14 సంవత్సరాల నుంచి ఇక్కడ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు నివసిస్తున్నారు ఇప్పటివరకు డ్రైనేజ్ సమస్య ఎక్కువగా ఉందని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన ఫలితం లేదని తెలిపారు. వర్షం కాలంలో డ్రైనేజీలో ముందుకు వెళ్లలేక నిలిచిపోవడం, ఆ నీరు ఎటూ వెళ్లలేక కాలనీలోని ఇళ్లలోకి చేరుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు

## సంపాదకీయం

# రాష్ట్రాల్లో గెలుపు ఎవరిది

దేశంలో ఎన్నికల సందడి మొదలైంది. కీలకమైన నాలుగు రాష్ట్రాలు మరియు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ ఐదు ప్రాంతాల్లో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చేసింది. ఈ ఐదురాష్ట్రాల ఎన్నికల్లో అస్సాంలో మాత్రమే కాంగ్రెస్, బీజేపీ ముఖాముఖి పోటీ పడుతున్నాయి. బెంగాల్ లో బీజేపీ టీఎంసీ, కేరళలో కాంగ్రెస్ , లెఫ్ట్ కూటములు.. తమిళనాడులో త్రిముఖ పోటీ ఉంది.




కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడంతో పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం , పుదుచ్చేరిలలో రాజకీయ సందడి పతాక స్థాయికి చేరింది. ఈ ఎన్నికలు కేవలం స్థానిక ప్రభుత్వాల మార్పుకే పరిమితం కాకుండా, కేంద్ర రాజకీయాల్లోనూ మార్పులు తీసుకురానున్నాయి. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల ఆధిపత్యం ఉన్న రాష్ట్రాల్లో జాతీయ పార్టీలు ఏ మేరకు పాగా వేస్తాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పశ్చిమ బెంగాల్ పోరు మళ్ళీ దీదీ వర్సెస్ మోదీ గా మారింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ తన పదేళ్ల సంక్షేమ పథకాలు ,బెంగాలీ అస్మితను నమ్ముకోగా, బీజేపీ అవినీతి , ప్రజల అసంతృప్తిని ప్రధాన అస్త్రాలుగా చేసుకుని బరిలోకి దిగుతోంది. గత ఎన్నికల కంటే ఈసారి బీజేపీ మరింత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండటంతో, బెంగాల్ గడ్డపై హోరాహోరీ పోరు తప్పేలా లేదు. ఇక్కడ చిన్నపాటి ఓట్ల చీలిక కూడా ఫలితాలను తలకిందులు చేసే అవకాశం ఉంది. దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. అధికార డీఎంకే కూటమి పటిష్టంగా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, సూపర్ స్టార్ విజయ్ రాజకీయ ప్రవేశం తమిళగ వెట్రి కజగం రూపంలో కొత్త సవాలును విసిరింది. అన్నాడీఎంకే తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో ఉండగా, విజయ్ రాకతో ఇక్కడ ముక్కోణపు పోటీ నెలకొంది. విజయ్ వైపు మళ్లుతున్న యువత ఓట్లు ఎవరి గెలుపును అడ్డుకుంటాయో అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. పుదుచ్చేరిలో కూడా ఇదే విధమైన కూటముల పోరు సాగుతోంది. డీఎంకే కూటమిలో కాంగ్రెస్, అన్నాడీఎంకే కూటమిలో బీజేపీ ఉన్నాయి. సాధారణంగా కేరళలో ఐదేళ్లకోసారి ప్రభుత్వం మారుతుంటుంది, కానీ గత ఎన్నికల్లో పినరయి విజయన్ ఆ సంప్రదాయాన్ని చెరిపివేశారు. ఎల్.డి.ఎఫ్ వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించాలని చూస్తోంది. మరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ ఈసారి ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని పట్టుదలతో ఉంది. బిజెపి ఇక్కడ బలమైన మూడో శక్తిగా ఎదగడానికి ప్రయత్నిస్తోంది. త్రిముఖ పోటీ జరిగే కొన్ని నియోజకవర్గాల్లో బిజెపి ఓట్లు ఎవరిని ముంచుతాయో అన్నది కీలకం. అస్సాంలో ప్రధాన పోటీ బిజెపి , కాంగ్రెస్ మధ్యే ఉంది. ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ సారథ్యంలో బిజెపి ధీమాగా ఉంది. మహాజోత్ కూటమి విచ్ఛిన్నం కావడం బిజెపికి కలిసి వచ్చే అంశం. కాంగ్రెస్ నాయకుడు గౌరవ్ గొగోయ్ తన వ్యక్తిగత చరిష్మాతో బిజెపికి గట్టి పోటీ ఇస్తున్నారు. అయితే, అభివృద్ధి మంత్రం , హిందూత్వ కార్డుతో బిజెపి పైచేయి సాధించే అవకాశాలు ఉన్నాయని ప్రాథమిక అంచనాలు చెబుతున్నాయి. ప్రతి రాష్ట్రంలోనూ స్థానిక సమస్యలతో పాటు జాతీయ అంశాలు కూడా ఓటర్లపై ప్రభావం చూపుతున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు అటు అధికార పక్షానికి, ఇటు విపక్ష కూటమికి అత్యంత ప్రతిష్టాత్మకం కానున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల తీర్పు భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే అవకాశం ఉంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడులలో ప్రాంతీయ పార్టీల పట్టు నిలుస్తుందా? లేదా జాతీయ పార్టీలు తమ ప్రభావం చూపిస్తాయా? అన్నది మే నెలలో తేలనుంది. తమిళనాడు, బెంగాల్, కేరళ, అస్సాం , పుదుచ్చేరి శాసనసభల పదవీకాలం మే, జూన్ నెలల్లో ముగియనుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, ఈసీ ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేసింది. క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఆరు రాష్ట్రాల్లోని ఎనిమిది స్థానాలకు ఉప ఎన్నికలు కూడా జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేల మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నికల వివరాలు:పశ్చిమ బెంగాల్‌లో వరుసగా అధికారంలో ఉన్న మమతా బెనర్జీకి ఈసారి వ్యతిరేక పవనాలు బలంగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. బీజేపీ బలమైన ప్రతిపక్షంగా అవతరించడం, క్షేత్రస్థాయిలో సంస్థాగత మార్పులు మమతా బెనర్జీకి పెద్ద సవాలుగా మారాయి. అవినీతి ఆరోపణలు, నిరుద్యోగ సమస్యలు మరియు శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వంపై వస్తున్న విమర్శలు దీదీకి మైనస్ పాయింట్లుగా మారుతున్నాయి. ప్రజలు మార్పును కోరుకుంటున్నారా? లేక సంక్షేమ పథకాలతో మమత మరోసారి అధికారాన్ని నిలబెట్టుకుంటారా? అన్నది వేచి చూడాలి. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వంపై ప్రజల స్పందన మిశ్రమంగా కనిపిస్తోంది. ధరల పెరుగుదల, మౌలిక సదుపాయాల కొరత, మరియు కొన్ని ప్రజా వ్యతిరేక విధానాలు స్టాలిన్ సర్కార్‌కు ఇబ్బందిగా మారాయి. తమిళనాడు రాజకీయాల్లో వస్తున్న కొత్త మార్పులు, మిత్రపక్షాల ఒత్తిడి మరియు బీజేపీ వంటి జాతీయ పార్టీల విస్తరణ స్టాలిన్ ఓటు బ్యాంకుకు ఎంతవరకు గండి కొడుతుందనేది కీలకం. సంక్షేమ కార్యక్రమాలపై పెడుతున్న భారీ వ్యయం మరియు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అధికార పక్షాన్ని ఆత్మరక్షణలో పడేశాయి. ఈ ఇద్దరు దిగ్గజ నాయకులు తమ పట్టును నిలబెట్టుకుంటారా లేక ఓటమిని మూటగట్టుకుంటారా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏది ఏమైనా, ఓటర్ల నాడి వేరుగా ఉంటుంది. సంక్షేమ పథకాలపై నమ్మకమా? లేక పరిపాలనలో మార్పు కోరుకుంటున్నారా? అన్నది మే 4న వెల్లడి కానుంది.

# జనసేన వర్సెస్ టీడీపీ

కాకినాడ – సూర్య వాస్తవం

పిఠాపురం నియోజకవర్గ శాశ్వత ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ ఉంటారని, ఆయన చేస్తున్న అభివృద్ధే అందుకు నిదర్శనమని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పిఠాపురంలో ఇప్పటికే 60,000 మందితో జనసేన ఒక బలమైన కుటుంబంగా మారిందని, త్వరలోనే లక్ష సభ్యత్వాల మార్కును చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కేవలం రాష్ట్ర స్థాయి నేత మాత్రమే కాదు, దేశ స్థాయి నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు కూడా పవన్ కళ్యాణ్ సేవలను కొనియాడుతూ, ఎంపీ వ్యాఖ్యలకు మద్దతు తెలిపారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఠాపురంలో పార్టీ శ్రేణులు పండుగ వాతావరణాన్ని తలపించేలా వేడుకలు నిర్వహించాయి. ఉప్పాడ బస్టాండ్ వద్ద భారీ కేక్ కట్ చేసిన అనంతరం, పిఠాపురం నుండి గొల్లప్రోలు వరకు జనసైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గొల్లప్రోలులో అట్టహాసంగా జెండా ఆవిష్కరణ జరిగింది. రాజకీయ వేడుకలతో పాటు సేవా నిరతిని చాటుకుంటూ, పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ సహ భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అయితే, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వ్యాఖ్యల వెనుక పిఠాపురం నియోజకవర్గంలో సాగుతున్న అంతర్గత రాజకీయ పోరు కారణమనే చర్చ నడుస్తోంది. ఇటీవల ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ఫ్లెక్సీపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చిన్నదిగా ఉండటంపై టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ అధికారులపై, జనసేన నేతలపై మండిపడ్డారు. ముఖ్యమంత్రికి ప్రాధాన్యత లేని చోట టీడీపీ కార్యకర్తలకు స్థానం ఎక్కడిదని ఆయన ప్రశ్నిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కూటమి నాయకులు రాష్ట్ర స్థాయిలో కలిసి ఉన్నప్పటికీ, పిఠాపురంలో మాత్రం టీడీపీ, జనసేన నేతల మధ్య 'కోల్డ్ వార్' నడుస్తోందని స్థానికులు చర్చించుకుంటున్నారు. వర్మ అసహనానికి కౌంటర్ గానే ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ "శాశ్వత ఎమ్మెల్యే" వ్యాఖ్యలు చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పిఠాపురంలో శుక్రవారం జరిగిన 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం చెలరేగింది. మున్సిపల్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చాలా చిన్నదిగా ఉండటంపై మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్రంగా మండిపడ్డారు. అధికారులే కూటమి పార్టీల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమిషనర్‌ను నిలదీశారు. ఇది కేవలం తనను మాత్రమే కాకుండా, మూడు పార్టీల నాయకులను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పిలిచి అవమానించడం తగదని సూచిస్తూ, అధికారుల తీరుకు నిరసనగా ఆయన సమావేశం మధ్యలోనే వెళ్ళిపోయారు.



వర్మకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు కూడా అధికారుల వ్యవహారశైలిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పిఠాపురంలో వర్మ బలమైన నాయకుడు. గతంలో ఓసారి పార్టీ టికెట్ రాకపోతే ఆయన ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలిచారు. పిఠాపురం నియోజకవర్గాన్ని బలమైన నియోజకవర్గంగా మార్చారు వర్మ. అయితే రాష్ట్ర స్థాయిలో పవన్ కళ్యాణ్ తో టిడిపికి పొత్తు అవసరం. గత అనుభవాల దృష్ట్యా పవన్ కళ్యాణ్ కు ఒక నియోజకవర్గం అవసరం వచ్చింది. అంతకుముందు ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోవడంతో 2024లో జాగ్రత్త పడ్డారు. అలా పిఠాపురం పై దృష్టి పడడంతో వర్మను సైడ్ చేయాల్సి వచ్చింది. బలమైన నాయకుడు కావడంతో ఆయన సాయం తీసుకోవాలని భావించి ప్రాధాన్యమిచ్చారు వర్మకు.. అయితే బలమైన హామీతోనే అప్పట్లో వర్మ పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రచారం ఉంది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. దీంతో రోజురోజుకు వర్మలో అసహనం పెరుగుతోంది. టిడిపి నాయకత్వం సైతం వర్మ విషయంలో నిస్సహాయతతో ఉంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పిఠాపురం నియోజకవర్గం లో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. వర్మ కు ఎటువంటి నామినేటెడ్ పదవి దక్కలేదు. ఆపై పిఠాపురం నియోజకవర్గంలో అధికార పార్టీగా సరైన గౌరవం దక్కడం లేదు. ఈ తరుణంలో పిఠాపురంలో జనసేన వర్సెస్ టిడిపి అన్నట్టు పరిస్థితి మారింది. రాష్ట్రస్థాయిలో పొత్తు ఉండడం.. పవన్ కీలకంగా ఉండడం.. ఆయనకు కాదని వర్మకు పదవి ఇచ్చే అవకాశం లేకపోవడంతో రోజురోజుకు పరిస్థితి శృతిమించుతోంది. అయితే పిఠాపురంలో తనకే కాదు చంద్రబాబుకు కూడా విలువ లేదని చెప్పేందుకే వర్మ అలా చేసి ఉంటారన్న టాక్ కూడా పొలిటికల్ వర్గాల్లో ఉంది. ఇప్పటికే పిఠాపురం అనేసరికి రకరకాల వివాదం నడుస్తూనే ఉంటుంది. ఒకానొక దశలో వర్మ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోతారని కూడా ప్రచారం నడిచింది. పార్టీ కోసం కష్టపడిన తాను ఎందుకు గుడ్ బై చెబుతానని వర్మ ప్రశ్నించారు కూడా. అయితే తన ఆవేదనంత పార్టీ కోసమే అన్నట్టు ఇప్పుడు వర్మ ప్రవర్తన ఉంది. దీనిపై టిడిపి నాయకత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

# మూడు రాజధానులతో జగన్..
# మూడు పార్టీలతో పవన్

నెల్లూరు – సూర్య వాస్తవం

ఏపీ రాజకీయాల్లో చంద్రబాబు తర్వాత ఎవరు అంటే కచ్చితంగా జగన్, పవన్, లోకేష్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తాయి. ఎందుకంటే ఆ ముగ్గురు ఎవరికి వారే ముద్ర చూపుకున్నారు. అయితే ప్రధానంగా జగన్ తో పాటు పవన్ రాజకీయ పార్టీలు ప్రారంభించి తమ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఆ ఇద్దరు నేతలది విభిన్నం. ఇద్దరూ తలోదారి తో ముందుకు సాగుతున్నారు. ఒకరు ఓటమితో ప్రస్థానాన్ని ప్రారంభించి.. గెలుపును అందుకున్నారు. మరొకరు విపరీతమైన సెంటిమెంట్ ప్రభావంతో గెలుపును అందుకొని.. భారీ ఓటమి మూటగట్టుకున్నారు. ఇద్దరికీ స్పష్టమైన తేడా ఉంది. అయితే పవన్ ఒక పద్ధతి ప్రకారం రాజకీయం చేస్తుండగా.. జగన్ తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసుడిగా కాంగ్రెస్ పార్టీ ఎంపీగా పొలిటికల్ ఎంట్రీ అదుర్స్ అనిపించారు జగన్మోహన్ రెడ్డి తండ్రి అకస్మిక మరణంతో వచ్చిన సెంటిమెంటును గుర్తించి ఓదార్పు యాత్రతో తనకు అనుకూలంగా మార్చుకున్నారు. అయితే ఒక రకమైన దూకుడు రాజకీయాన్ని అలవాటు చేసుకున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత పూర్తిగా పొలిటికల్ సీన్ మారిపోయింది. అప్పటివరకు ఉన్న రాజకీయ హుందాతనం పూర్తిగా మారిపోయింది. రాజకీయ వికృత క్రీడతో వ్యక్తిత్వ హరణం మొదలైంది అప్పటి నుంచే. అసలు రాజకీయాలతో సంబంధం లేని మహిళలను రాజకీయ వేదికలు ఎక్కించారు. వారితో సాటి మహిళలను ఆ గౌరవంగా మాట్లాడించారు. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన చట్టసభల్లో మహిళల ఆత్మగౌరవం దెబ్బతీసేలా వ్యాఖ్యానాలు చేశారు.



రక్త సంబంధాలు, కుటుంబ సభ్యుల హత్యలను కూడా రాజకీయానికి వాడుకోవచ్చు అని నేటి తరానికి చేసి చూపించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఒకే ఒక్క ఛాన్స్ అవకాశం ఇస్తే రాష్ట్ర రాజధానిని మూడు ముక్కలు చేస్తానని చేసి చూపించారు జగన్. అధికారం అనేది ప్రజల ప్రగతి కోసం కాదు.. ప్రత్యర్థి నేతల రాజకీయ కక్ష సాధింపుల కోసమని భావించారు జగన్మోహన్ రెడ్డి. పవన్ కళ్యాణ్ జనసేన ప్రస్థానాన్ని పరిశీలిస్తే మాత్రం.. తాము అధికారం కోసం కాదు ప్రజల గొంతుకై పని చేస్తామని చెప్పారు పవన్ కళ్యాణ్. ఎన్నెన్నో అవమానాలు, మరెన్నో అవహేళనలు ఎదుర్కొని.. మూడు పెళ్లిళ్లు అనే వ్యక్తిగత దాడిని భరిస్తూ.. ఓటమి అనే భారాన్ని అధిగమిస్తూ ముందుకు సాగారు పవన్ కళ్యాణ్. 100% సాలిడ్ గెలుపుతో.. అధికారం ఎవరి సొత్తు కాదు అని తేల్చి చెప్పారు. రాష్ట్ర బాగు కోసం తన స్థాయిని తగ్గించుకున్నారు. రాష్ట్ర ప్రజల ప్రగతి కోసం తన పార్టీ స్థానాన్ని కూడా తగ్గించుకొని మరి నెగ్గారు పవన్. అనుభవానికి పెద్ద పీట వేస్తూ చంద్రబాబు నాయకత్వానికి జై కొట్టారు. ప్రభుత్వం అంటే అందలం ఎత్తడం కాదు.. ప్రజల కోసం పనిచేయడం అని చాటి చెప్పారు. జగన్ మూడు రాజధానులతో ప్రాంతాలను, ప్రజలను విడగొడితే.. పవన్ మాత్రం మూడు పార్టీలతో జత కలిసి ఈ రాష్ట్ర భవితను మారుస్తున్నారు. అందుకే ఆ నేతలు ఇద్దరి మధ్య వైరుధ్యం పై మేధావులు ఎక్కువగా ఆలోచిస్తుంటారు. మొన్నటి వరకు పవన్ కళ్యాణ్ పై సినీ అభిమానమే ఉండేది. కానీ మేధావులతో పాటు తటస్థుల అభిమానాన్ని పొందుతున్నారు తన చర్యలతో పవన్.

## ఏపీలో ప్రజలకు గ్యాస్ కష్టాలు ఉండవు

**- అబద్ధపు ప్రచారం చేసేవారిపై కఠిన చర్యలు తప్పవు**

**- ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్**



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** గ్యాస్ రేట్లు పెరిగాయని గ్యాస్ ఏజెన్సీ గాని ఎవరైనా సిలిండర్స్ ఎక్కువ ధరకి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఆర్థిక మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో విపరీతమైన అపద్ధపు ప్రచారాలు చేస్తున్నారుని, ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ లో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని ఇతర రాష్ట్రాలలో ఎక్కడైనా, ఏమైనా జరిగితే అక్కడ విజువల్స్ తీసుకొని ఇక్కడ ఏదో జరిగిందని ప్రచారం చేస్తున్నారు. ఇటువంటి ప్రచారం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆర్థిక మంత్రి అన్నారు. గ్యాస్ కంపెనీలతో మాట్లాడినప్పుడు అందరూ వారి ఉత్పత్తి 15% పెంచామన్నారు. సరఫరాలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎందుకంటే ఇది ప్రతి కుటుంబాన్ని ప్రభావితం చేసే అంశం దీనివల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## మాదకద్రవ్యాలు, మొబైల్ దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన



**వేంపల్లె – సూర్య వాస్తవం :** వేంపల్లె పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యార్థుల్లో మంచి అలవాట్లు పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మై భారత్, నిఘమా ఫౌండేషన్ వారి సహకారంతో సంయుక్త ఆధ్వర్యంలో పరివర్తన కార్యక్రమం భాగంగా మాదకద్రవ్యాలు మొబైల్ ఫోన్ వలన కలిగే అనర్థాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, యువత సరదాగా ప్రారంభించే మాదకద్రవ్యాల అలవాటు, అధిక మొబైల్ వినియోగం చివరికి వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. మొబైల్ ఫోన్‌ను చదువు అవసరాలకు మాత్రమే పరిమితం చేసి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంచి ఆలోచనలు, మంచి స్నేహాలు, కష్టపడి చదివే అలవాటు విద్యార్థులను గొప్ప స్థాయికి తీసుకెళ్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ సమన్వయకర్త సోమల వెంకటేష్ సుబ్బయ్య, శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## త్యాగానికి నిలువెత్తు రూపం పొట్టి శ్రీరాములు

**- నివాళులర్పించిన జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి**

**పులివెందుల – సూర్య వాస్తవం :** పులివెందులలోని పూల అంగళ్ల కూడలి వద్ద అత్యంత గౌరవ ప్రదంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సోమవారం పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి టిడిపి శ్రేణులు కలిసి ఘన నివాళులు అర్పించారు. ముందుగా మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో అంజలి ఘటిస్తూ, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై ప్రాణత్యాగం చేసిన శ్రీరాములు నిస్వార్థ సేవలను మరియు వారి మహోన్నత ఆశయాలను స్మరిస్తూ, తెలుగు జాతి ఉన్నంత వరకు అమరజీవి కీర్తి అజరామరమని, వారి త్యాగఫలమే నేటి మన రాష్ట్ర ఏర్పాటుకు మూలకారణమని ప్రస్తావన,?తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని ప్రజాప్రతినిధులు ఉద్ఘాటించరు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్, టీడీపి నాయకులు తూగుట్ల మధు, నాలగారి భాస్కర్ రెడ్డి,కొరియర్ ప్రసాద్,సాయి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములు త్యాగానికి సాటి మరొకటి లేదు

**- మహాత్ముడు జాతిపిత కాగా పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర పిత**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె – సూర్య వాస్తవం :** చరిత్రలో అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగానికి సాటి మరొకటి లేదని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ దధీచి తన వెన్నెముకను దానం చేయగా,శిబి చక్రవర్తి తన శరీరంలోని మాంసం కోసి దానం చేయగా, బలి చక్రవర్తి శ్రీమహావిష్ణువుకు మూడు అడుగుల భూమి దానం చేయగా, కర్ణుడు సహజ కవచకుండలాలను దానం చేయగా అమర పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలనే త్యాగం చేశారన్నారు. తెలుగు భాష మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అమరజీవి అని, ఆదర్శప్రాయుడని తులసి రెడ్డి కీర్తించారు. పొట్టి శ్రీరాములు అసలైన గాంధీయవాది అని, హరిజనుల ఆలయ ప్రవేశం కోసం, మద్యపాన నిషేధం కోసం, జైళ్ళ సంస్కరణ కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని తులసిరెడ్డి కొని యాడారు. మహాత్మా గాంధీ జాతిపిత కాగా పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర పిత అన్నారు. ప్రేమ, వినయం, సేవ,నిస్వార్థత,కార్య దక్షిత మూర్తిభవించిన స్వరూపమే పొట్టి శ్రీరాములు. ఆయన స్వాతంత్ర సమరయోధులు. 1930లో ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని జైలు శిక్ష అనుభవించాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించాడు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ కారణంగా దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా నాడు ఆంధ్ర రాష్ట్రం,నేడు ఆంధ్రప్రదేశ్ ఏర్పాట య్యాయి. అటువంటి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జీవో 85 జారీ చేయడం ఒక చారిత్రాత్మక తప్పిదం. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా ఆ జీవోను కొనసాగించడం మరింత చారిత్రిక తప్పిదం చెప్పారు. దీని వలన పొట్టి శ్రీరాములు ఆత్మ క్షోభిస్తుంది. అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని కూటమి ప్రభుత్వం ఆవిష్కరించడం హర్షనీయం. అదే సమయంలో జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85ను రద్దుచేసి పాఠశాల విద్యలో, ప్రత్యేకించి ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేసినప్పుడే పొట్టి శ్రీరాములు ఆత్మకు నిజమైన శాంతి లభిస్తుందని తులసి రెడ్డి అన్నారు.

పొట్టి శ్రీరాములు తన జీవితమంతా మద్యపాన నిషేధం కోసం కృషి చేశారు. కానీ దురదృష్టవశాత్తు గతంలో వైకాపా ప్రభుత్వం, నేడుకూటమి ప్రభుత్వం తాగండి ఊగండి అంటూ మద్యపాన నిషా పథకాన్ని అమలు చేయడం దురదృష్టకరం. పొట్టి శ్రీరాములు మీద ప్రేమ ఉంటే రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, రాఘవయ్య, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావకాశాల సరోవరం వైవీయు

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో యోగి వేమన విశ్వవిద్యాలయ వైవీయు ఆచార్యులు డా. ఎన్ ఈశ్వర రెడ్డి.**



**వేంపల్లె – సూర్యవాస్తవం :** తెలుగు శాఖాధిపతి ఈశ్వర్ రెడ్డి నాయకత్వంలో గెస్ట్ లెక్చర్ నిర్వహిం చారు. ముఖ్య వక్తగా పాల్గొన్న ఆచార్య ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మెరుగైన ఉన్నత విద్య అవకాశా లకు యోగివేమన విద్యాలయం ఒక సరోవరం లాంటిదని, మంచి విద్య కోరుకునేవారు విశ్వవిద్యా లయం దాకా వచ్చి తీరాలని యోగి వేమన విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ ఎన్.ఈశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. వేంపల్లె లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన అతిథి ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల యువతను దృష్టిలో ఉంచుకొని అందరికీ అందుబాటులో ఉండే విధంగా యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని, ప్రతి పేద విద్యార్థికి ఈ విశ్వవిద్యాలయం చదువుకునే అవకాశం కల్పిస్తుందని అన్నారు. డిగ్రీ దాకా చదివిన చదువు ఇంటి పునాది లాంటిదని, ఆ పై చదువుకున్న చదువు గోడలు, స్లాబు, అంతర్గత అలంకరణ లాంటిదని ఉదహరించారు. డిగ్రీతో విద్యను ఆపేస్తే, ఇంటి నిర్మాణాన్ని పునాదులతో ఆపేసినట్టేనని, అందువల్ల ప్రయోజనం ఉండదని అన్నారు. 28 శాఖలతో యోగివేమన విద్యాలయం ప్రతి ఒక్కరి విద్యా దాహాన్ని తీరుస్తోందని పేర్కొన్నారు. కష్టాలు సమస్యలు విద్యకు అడ్డుకాదని, ప్రతి సమస్య మనిషికి మరింత బలం చేకూరుస్తుందని, అలాంటి సానుకూల దృక్పథంతో నడిచే వారికి ఈ ప్రపంచ ద్వారాలు తెరిచి ఉంటాయని చైతన్య పరిచారు. సెల్ ఫోను, సోషల్ మీడియా, ప్రేమ పేరుతో జరిగే ఆకర్షణ ఇవన్నీ జీవిత లక్ష్యాన్ని నీరుగారిస్తాయని, విలువైన సమయాన్ని లక్ష్యసాధనకు వినియోగిం చుకోవాలని తెలిపారు. పద్యాలతో గేయాలతో వ్యక్తిత్వ వికాస అంశాలను బోధించి విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్ర, అధ్యాపకులు డాక్టర్ గంగాధర్, తెలుగుశాఖ హెడ్ డా. నాగలక్ష్మి దేవి , డాక్టర్ మాధవరావు, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## చక్రాయపేట మండల వాసులకు టోల్ గేట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి


**- జడ్పిటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి**




**చక్రాయపేట – సూర్యవాస్తవం :** చక్రాయపేట మండలం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండలాధ్యక్షులు మాధవి బాలకృష్ణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చక్రాయపేట మండలంలో నూతనంగా టోల్ గేట్ ఏర్పాటు చేస్తున్నారని, చక్రాయపేట మండల వాసులకు ఈ టోల్ గేట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో సర్వసభ్య కమిటీ ఆమో దించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. అలాగే వెలిగల్లు నీళ్ల బోడిగుండుపల్లె కు, అక్కడ నుంచి వరికుంటపల్లె చెరువు లకు నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వరికుంటపల్లె చెరువు కు నీరు వస్తే గొట్లమిట్ట చెరువు, మహదేవపల్లె చెరువు, కుప్పం చెరువు, కుమ్మలోని గుట్ట చెరువు, నర్సపల్లె చెరువు లకు నీరు చేరుతుందని అన్నారు. దీంతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. వ్యవసాయం ఒక పండుగలా మారుతుందని జడ్పిటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఇందుకు కమిటీ కూడా ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో చక్రాయపేట తహశీల్దార్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

**పులివెందుల – సూర్యవాస్తవం :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ ముస్లిం సోదరులకు అండగా నిలిచారు. స్థానిక జామియా మసీద్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేద ముస్లిం కుటుంబాలకు ఆయన సొంత నిధులతో 'రంజాన్ తోఫా' (నిత్యవసర సరుకులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు నూరుల్లా మాట్లాడుతూ ఛైర్మన్ వరప్రసాద్ గత ఆరు ఏళ్లుగా ప్రతి ఏటా రంజాన్ మాసంలో తన సొంత ఖర్చులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఆయన చేస్తున్న ఈ కృషి అభినందనీయమని పేర్కొన్నారు. రంజాన్ తోఫా పంపిణీ చేయడానికి విచ్చేసిన ఛైర్మన్ వరప్రసాద్‌కు ముస్లిం పెద్దలు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జామీఇమాం దుశ్శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం మౌలానా ముహమ్మద్ ఆరిషా నేతృత్వంలో ముస్లిం సోదరులు ఆయన క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు (దువా)చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు నూరుల్లా, కౌన్సిలర్లు ఖాదర్ బాషా, పార్నపల్లి కిషోర్,మస్తాన్,షఫీ వైఎస్ఆర్సిపి, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# 'రైతన్నా నీకోసం' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## - ఎమ్మెల్యే కందికుంట



**కదిరి - సూర్యవాస్తవం :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రధానమంత్రి కిసాన్ యోజన, అలాగే అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి మూడో విడతలో భాగంగా డబ్బులు పంపిణీ కార్యక్రమం జరిగిందని, హంద్రీనీవా కాలువల ద్వారా చెరువులకు నీరు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఈ కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినిగం చేసుకోవాలని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు సోమవారం కదిరి ప్రభుత్వ ఆర్ అండ్ బి బంగ్లా లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే ప్రధానమంత్రి కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతన్నలకు డబ్బులు పంపిణీ కార్యక్రమం జరిగిందని, దీనికి తోడుగా రైతన్నా నీకోసం కార్యక్రమం ద్వారా అలాగే కదిరి నియోజకవర్గం రైతన్నలకు పంపిణీ కార్యక్రమం జరిగిందని ఆయన పేర్కొన్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ఎడారి ప్రాంతంగా మారకూడద న్న దృఢ సంకల్పంతో ప్రతి చెరువుకు నీరు ఇచ్చే కార్యక్రమాన్ని ఇహంద్రీనీవా సుజల స్రవంతి కార్యక్రమం ద్వారా చెరువులకు నీరునిచ్చి త్రాగునీరు, సాగునీరు సరఫరాకు ఊతమిచ్చారని తద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు, దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ తో చర్చ సమావేశాలు నిర్వహించామని తద్వారా చెరువుల అనుసంధానికి సాంకేతికంగా జెసిబిలను, ఇటా చిలను ఏర్పాటు చేశామని తద్వారా భూగర్భ జలాలను పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, ఈ విషయమే కూటమి ప్రభుత్వం నాయకులు గాని, కార్యకర్తలు గాని, ప్రజలకు, రైతన్నలకు అవగాహన కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమం ఏ పార్టీకి సంబంధం లేదని మన ఊరు, మన నీరు కార్యక్రమం ద్వారా ప్రజలందరూ, రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతన్నలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

### -'ప్రజా దర్బార్'లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** మండలంలోని బోరెడ్డిగారిపల్లి లో సోమవారం మంత్రి స్వగృహంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్యాలువ పుష్పగుచ్చములతో మంత్రిని సత్కరించినారు.

# మహా ప్రసాదంతో ముగిసిన ఆరాధన మహోత్సవాలు



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** మహిమాన్వితుడు మహాయోగి పొంగవుడైన శ్రీశ్రీశ్రీ అవధూత యోగీంద్ర నారాయణ రెడ్డి స్వామి 112 వ ఆరాధన మహోత్సవాలు సోమవారం మహా ప్రసాదం వినియోగంతో రెండు రోజులు పాటు జరిగిన ఆరాధన మహోత్సవాలు వైభవంగా ముగిశాయి. ఆదివారం రాత్రి స్వామివారి జెండా మెరవనితోపాటు, స్వామివారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తుల మధ్య నారాయణునికి స్వాములవారి గ్రామం అద్భుతంగా జరిగినది. ఆయన ఉత్సవం వెంట వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కోలాటం భజన గురువులు తమ బృందాల చేత కోలాటం వేయించడంతో భక్తులను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా అదేవిధంగా ఈ ఆరాధన మహోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులందరికీ ఆదివారం సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమాన్ని రుచికరమైన వంటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్నదానం చేయడం జరిగినది. ఆదివారం తెల్లవారుజామున స్వామివారి ఉత్సవం అనంతరం మధ్యాహ్నం వేళ శ్రీశ్రీశ్రీ అవధూత యోగేంద్ర నారాయణరెడ్డి స్వాముల వారికి మహా ప్రసాద వినియోగాన్ని అందజేసి ఉత్సవాలకు విచ్చేసిన భక్తులందరికీ పెద్ద ఎత్తున మహాప్రసాదాన్ని పంపిణీ చేశారు. రెండు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలలో ఎటువంటి అవాంతరాలు జరగకుండా ఉండేందుకు కోసం ముందు జాగ్రత్త చర్యగా మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ రూరల్ సీఐ శివశంకర్ యాదవ్ నా ఆధ్వర్యంలో స్థానిక ఎస్పై శివప్రసాద్ అధ్యక్షతన పెద్ద ఎత్తున పోలీసు బలగాలను ఏర్పాటు చేసి ఉత్సవాలలో ఎటువంటి ఆటంకాలు గానీ జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అదేవిధంగా ఏపీఎస్ఆర్టీసీ కి చెందిన అటు బద్వేలు ఇటు మైదుకూరు డిపోల నుండి యాత్రికుల కోసం ప్రత్యేక బస్సులను నడపడం జరిగినది. రెండు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముగియడంతో నిర్వాహకులు అటు పోలీసు సిబ్బందికి ఇటు రెవెన్యూ సిబ్బందికి అటు ఆర్టీసీ అధికారులకు ఈ ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# రంజాన్ పండుగను పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ



**వేంపల్లె -సూర్య వాస్తవం:** వేంపల్లె పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ బట్టలు పంపిణీ చేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని సోమవారం టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న కార్మికులు అందరికి మహిళాలకు చీరలు, మగ వారికి షర్ట్, ప్యాంట్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేత షబ్బీర్ మాట్లాడుతూ ప్రతి ఎడాది లాగే ఈ ఎడాది కూడ రంజాన్ పండుగను పురస్కరించుకుని 60 మందికి పారిశుద్ధ్య కార్మికులకు, పేదలకు బట్టలు పంపిణీ చేసినట్లు తెలిపారు. రంజాన్ మాసంలో ఎక్కువగా పేదవారికి జకాత్ పేరుతో ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని చెప్పారు. సంపాదించిన సోమ్ము లో కొద్ది భాగంగా తీసి పేదవారికి ఆర్థికంగా ఆదుకోవాలని ఖురాన్ గ్రంథంలో ఉందని చెప్పారు. అందరు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకొనేందుకు తన వంతు సహాయంగా పేదవారికి ఆదుకొంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగధర్ రెడ్డి, టిడిపి నేతలు మహబూబ్ షరీఫ్, షోహేల్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# రోగుల బాధలు చూడలేకపోయా!


### - మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రమణ
### - అనంతపురం జీజీహెచ్‌కు 60 స్టీల్ స్టూళ్ల వితరణ
### - సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్ఎంఓ డాక్టర్ హేమలతకు అందజేసిన దాత
### - దాతను సన్మానించిన ఆస్పత్రి అధికారులు



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం:** 'ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడిగా పలుమార్లు అనంత పురంలోని పెద్దాస్పత్రికి వచ్చా. ఇక్కడ రోగులు, వారి సహాయకులు కూర్చో నేందుకు సరైన సౌకర్యాలు లేవు. కొందరు నిలబడలేక నరక యాతన అనుభవిస్తుంటే, మరి కొందరు చెట్ల కింద గంటలకొద్దీ నిరీక్షించే దృశ్యాలు చూడలేకపోయా. ఆస్పత్రికి నా వంతు ఏదైనా చేయాలనుకుంటే తొలుత రోగులు, వారి సహాయకులు కూర్చోనేందుకు వీలుగా చైర్లు గానీ, స్టూళ్లు గానీ అందించాలనుకున్నా. అందుకే ఈ రోజు 60 స్టీల్‌తో తయారు చేసిన స్టూళ్లు కొనుగోలు చేసి ఆస్పత్రికి తెచ్చా. వాటిని సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలతకు అందజేశా. ఈ రోజు నాకు ఎంతో సంతోషంగా ఉంది' అంటూ అనంతపురంలోని మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రమణ అన్నారు. తన భార్య దివంగత మీనాక్షమ్మ పేరుతో ఏర్పాటు చేసిన ఫౌండేషన్ తరఫున వాటిని అందించడం ఆనందంగా ఉందని ఆయన వివరించారు. ప్లాస్టిక్ అయితే త్వరగా పాడైపోతాయి. అందుకే స్టీల్ తో తయారు చేసిన స్టూళ్లను కొనుగోలు చేసి తెచ్చానంటూ పేర్కొన్నారు. దీనిపై సూపరింటెండెంట్ మల్లీశ్వరి స్పందిస్తూ.. దాత రమణను అభినందించారు. ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత మాట్లాడుతూ... దాత రమణను మనస్సున్న మారాజుగా అభివర్ణించారు. తాము ఆస్పత్రి అభివృద్ధికి ఎప్పుడేం అడిగినా కాదనుకుండా ముందుకొచ్చే రమణకు ఎంతగానో రుణపడి ఉన్నామన్నారు. ఆయన సేవలను ఆమె కొనియాడారు. అనంతరం దాత రమణను పూలమాలలు, శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో చిన్న పిల్లల డాక్టర్ ప్రణీత్, ఐసీపీఎస్ డీసీపీఓ మంజునాథ్, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# రైతన్న క్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

### - వై. నాగేశ్వరరావు యాదవ్ డిసిఎంఎస్ ఛైర్మన్ , జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు




**డోన్ - సూర్య వాస్తవం:** డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలం హను మంతరాయుని పల్లెలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో డీసీఎంస్ చైర్మన్ వై.నాగేశ్వర యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింద. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు. వై.నాగేశ్వరరావు యాదవ్ వ్యవసాయ అధికారులు ఇంటింటిని సందర్శించి కరపత్రాలను అందించి రైతన్నల కు మేలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంచ సూత్రాలను అమలు చేస్తున్నారని, పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయడం, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు... అనే ఐదు అంశాలపై రైతులతో పాటు వారి కుటుంబ సభ్యులను కూడా చైతన్యవంతులను చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని. వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా, పట్టు, పాడి రైతులతో పాటు పౌల్ట్రీ, గొర్రెల పెంపకదారులకు కూడా ఈ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటవుతుందని.. దీని వల్ల భూమి సారం కోల్పోకుండా ఉంటుందని, రైతులు ఏ పంట సాగు చేశారు, వారికి ఎలాంటి సహాయం కావాలనేది నేరుగా తెలుసుకోవడానికి, పంటల సాగులో పురుగు మందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు అర్థమయ్యేలా స్పష్టంగా తెలియజేశారు. రసాయనాలు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలు, సేంద్రియ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందో తెలపడం జరిగింది.సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్‌ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలు రైతులకు అర్థమయ్యేలా తెలియజేశామన్నారు.

# పది పరీక్షలకు 360 మంది డుమ్మా




**అనంతపురం- సూర్య వాస్తవం:** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి మొదలయ్యాయి. అనంతపురం జిల్లా వ్యక్తంగా తొలి రోజు పరీక్షకు 360 మంది విద్యార్థులు డుమ్మా కొట్టినట్లు డీఈఓ కడప ప్రసాద్ బాబు తెలిపారు. తొలి తెలుగు పరీక్షకు జిల్లాలో 143 కేంద్రాల్లో రెగ్యులర్, ప్రైవేట్ అభ్యర్థులు కలిపి మొత్తం 32,289 మందికి గాను 31,929 మంది హాజరయ్యారని వివరించారు. అందులో 360 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆనంద్ పరిశీలించారని డీఈఓ తెలిపారు. ఏడు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 54 సెంటర్లను సందర్శించాయని పేర్కొన్నారు. తాను ఆరు కేంద్రాలను పరిశీలించినట్లు డీఈఓ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ స్థాయిల అధికారులు మొత్తం 73 పరీక్షా కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు. తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు వెల్లడించారు.




# హంద్రీనీవా అసిస్టెంట్ మేనేజర్‌పై ఫిర్యాదు..?

**కర్నూలు క్రైమ్ – సూర్య వాస్తవం :** కర్నూలు జిల్లా హంద్రీనీవా సుజల స్రవంతి కార్యాలయం రెండవ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం లో ఓ ప్రభుత్వ అసిస్టెంట్ ఇంజినీర్ ఉద్యోగి తప్పుడు సదరం ధృవీకరణ పత్రాలు సమర్పించి ప్రభుత్వం నుండి లబ్ధి పొందినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉన్న కూడా అంగవైకల్యం ఉందంటూ తప్పుడు ధృవీకరణ తో సర్టిఫికెట్ సమర్పించడం జరిగిందని సదరం ధృవీకరణ పత్రాలు మరియు ప్రభుత్వ రాయితీ పథకాలు దుర్వినియోగం కు పాల్పడుతున్నాడని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అంగ వైకల్యం ఉంటే సదరు ఉద్యోగి సమర్పించిన సదరం ధృవీకరణ పత్రాలు రీ వెరిఫై చేయాలని రీ వెరిఫై కొరకు చర్యలు తీసుకోవాలని తదుపరి ఇతని పై సర్వీసు రూల్స్ ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని రికవరీ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రీవెన్స్ ద్వారా జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందాయి. అన్ని తెలిసినా కూడా ఆ శాఖా కార్యాలయ అధికారులు పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

పూర్తి ఆధారాలతో రేపటి కథనం.




# సీహెచ్‌ఎస్ నోటిఫికేషన్‌కు తాత్కాలిక బ్రేక్..?

- 2023 నోటిఫికేషన్ రోస్టర్ పాయింట్లలో స్పష్టతపై జీఏడికు లేఖ
- జి.ఏ.డి నుండి స్పష్టత వచ్చే వరకు నియామకాల ప్రక్రియకు నిలుపుదల : డి.సి.హెచ్.ఎస్
- ఉద్దేశ పూర్వకంగానే రోస్టర్ పాయింట్లు మార్పు : ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కార్యదర్శి పృథ్వీ ఫిర్యాదు
- కీలకంగా వ్యవహరించిన ఉదయ్ భాస్కర్, పవన్(యెర్రిస్వామి), సాయి చరణ్, నాగార్జునపై చర్యలు శూన్యం

**అనంతపురం టౌన్ – సూర్య వాస్తవం :**

అనంతపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి పరిధిలో విడుదల చేసిన 2023 నోటిఫికేషన్‌లో 100 రోస్టర్ పాయింట్లు సైకిల్ పూర్తి కాకుండా మొదటినుంచి రోస్టర్ పాయింట్లు ప్రారంభం చేసారని , ఉద్దేశపూర్వకంగా తమకు అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు అప్పటి నియామకాలలో కీలక పాత్ర పోషించిన సిబ్బంది ఉదయ్ భాస్కర్ సాయి చరణ్ అని ఆరోపించారు. జిల్లాలో వైద్య విభాగం లో ప్రభుత్వ మెడికల్ కళాశాల, డి.యం.హెచ్.ఓ , జి. జి.హెచ్ లో పాటిస్తున్న రోస్టర్ విధానాలకు బిన్నంగా 2023 నోటిఫికేషన్ లో రోస్టర్ విధానాన్ని అనుసరించారు అని తక్షణమే 2023–25 నోటిఫికేషన్ రద్దు చేసి మరో నోటిఫికేషన్ విడుదల చేయాలని బాధ్యులైన సిబ్బంది పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ తరుపున సంస్థ రాష్ట్ర కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వీ తదితర బృందం ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. నియామకాల సిబ్బంది అయిన ఉదయ్ భాస్కర్ ,పవన్(యెర్రిస్వామి), సాయి చరణ్ , ఇంకా పలువురు నోటిఫికేషన్ లో పాల్గొన్న మినిస్టీరియల్ సిబ్బందికి డి.సి.హెచ్.ఎస్ అధికారి నేటి వరకు మెమో కూడా జారీ చేయలేదని నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. సర్వీసు కాండిడేట్లు ఇతర ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు దరఖాస్తు చేసే ముందు అప్రమత్తంగా ఉండాలని భవిష్యత్‌లో రోస్టర్ పాయింట్లు మరియు నియామకాలు విధివిధానాలు లో తప్పులు ఉంటే ఉద్యోగం కోల్పోయే అవకాశం ఉందని సర్వీసు లో ఉండే కాండిడేట్ లు పాత ఉద్యోగం వదిలి ప్రస్తుత నోటిఫికేషన్‌లో నియామకం అయితే భవిష్యత్ లో లీగల్ సమస్యలు వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

**డి.సి.హెచ్.ఎస్ వివరణ...**

2023 నోటిఫికేషన్ జరిగిన సమయంలో నేను బాధ్యతలు తీసుకోలేదు. 2023 నోటిఫికేషన్ లో రోస్టర్ పాయింట్లు విధానం పై స్పష్టత కొరకు జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్ కు లేఖ రాశాము. జి.ఏ.డి నుండి స్పష్టత రాగానే 2023 నోటిఫికేషన్ లో నియామకం అయిన ఉద్యోగులపై తొలగింపు చర్యలు తీసుకుంటా మని అప్పటి వరకు ప్రస్తుతం జరుగుతున్న 2025 నోటిఫికేషన్ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు స్పష్టం చేశారు.

# రాజకీయ లబ్ధి కోసమే సునీత ఆరాటం

- చంద్రబాబుకు రాజకీయ అవసరమున్న సమయంలో సునీత బయటకు వస్తారు
- ఏకపక్షంగా సిబిఐ దర్యాప్తు
- జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

**పులివెందుల – సూర్య వాస్తవం:**
రాజకీయ లబ్ధి కోసమే సునీత ఆరాటపడుతున్నారని, చంద్రబాబుకు రాజకీయ అవసరం ఉన్న సమయంలో సునీత బయటకు వచ్చి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, వివేక హత్య కేసులో ఏకపక్షంగా సిబిఐ విచారణ కొనసాగిందని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం న్యూఢిల్లీ నుండి వివేక కేసుకు సంబంధించి పలు విషయాలను జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మీడియాకు తెలుపుతూ వివేక కేసుకు సంబంధించి ఆయన కుమార్తె సునీత అనేక అంశాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని, వివేకానంద రెడ్డిది గుండెపోటు అనే సృష్టించింది సునీతతో పాటు నర్రెరెడ్డి రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తులని, వివేక హత్య గురించి ముందుగా పోలీసులకు సమాచారం ఇచ్చింది తానేనని, తప్పుడు సాక్షాలు చెప్పాలని సునీత కొందరిపై ఒత్తిడి చేశారని, వారు చెప్పినట్లే సిబిఐకి చెప్పాలని సునీత బెదిరించారని, రామ్ సింగ్ విచారణ అధికారిగా వచ్చాక కేసు పక్కదారి పట్టడం జరిగిందని, సిబిఐ డైరెక్టర్ కు అనేక సాక్షాలు సమర్పించి విచారణ జరిపించాలని అనేక సందర్భాలలో అభ్యర్థించామని అలా కాకుండా సిబిఐ తనకు నచ్చిన వారిని మాత్రమే పిలిపించి మాట్లాడారని, వైయస్ వివేకా కేసును చంద్రబాబు రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని, వచ్చే ఎన్నికల వరకు వివేకా కేసు కొనసాగ దీయాలనేది సునీత చంద్రబాబుల ప్రధాన ఉద్దేశం అని, సిబిఐ స్టేట్మెంట్ తీసుకునే సమయంలో సునీతను లెటర్ గురించి వివరణ అడగగా లెటర్ గురించి సిబిఐ అడిగిన ప్రశ్నలకు సునీత సరైన సమాధానం అందించలేదని, సునీత కీలక అంశాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని, సునీత కు దస్తగిరి అత్యంత ఆప్తుడని, దస్తగిరి బెయిల్ రద్దు కాకుండా సునీత అడ్డుకుంటున్నారని, దస్తగిరి తరపున లుద్రా న పెట్టి కేసు వాదనలు వినిపి స్తున్నారని, విచారణ సక్రమంగా చేయాలని సిబిఐ డైరె క్టర్లకు అనేకసార్లు విన్నవించుకున్నామని మూడేళ్లుగా విచారణ సక్రమంగా జరగకుండా సునీత అడ్డుకుంటు న్నారని, ఏదో ఒక రోజు నిజం బయటకు వస్తుందని ఈ కేసును సిబిఐ న్యాయస్థానం ద్వారా త్వరగా విచారణ పూర్తి చేయాలని అనేకసార్లు పేర్కొన్నామని, దస్తగిరి, డ్రైవర్ ప్రసాద్, రాజశేఖర్ ఇచ్చిన స్టేట్మెంట్లను సునీత చదవ లేదని, హత్యకు ముందు రోజు రాజశేఖర్ ను ఎందుకు కాళహస్తికి పంపిం చారో తెలియాలని, చివరి రోజుల్లో వివేకానంద రెడ్డిని మానసికంగా వేధించారని, డాక్యు మెంట్స్ కోసమే వివేకానంద రెడ్డిని హత్య చేశామని దస్తగిరి చెప్పారని, పిఏ కృష్ణారెడ్డి ఇచ్చిన లెటర్ ను సునీత పోలీసులకు ఎందుకు అందించలేదు తెలియాలని, సిబిఐ విచారణ ఏకపక్షంగా కొనసాగిందని హత్య జరిగిన రోజు చంద్రబాబు అధికారంలో ఉన్నారని సాక్షులకు శిక్షణ ఇచ్చి మరి నాపై వ్యతిరేకంగా వాంగ్మూలాలు ఇప్పించారని, శివప్రసాద్ రెడ్డి తనకు ఫోన్ చేసి వివేకాకు గుండెపోటు అని చెప్పారని, గుండెపోటు వచ్చిందని థియరీ సృష్టించింది సునీత రాజశేఖర్ రెడ్డి అని దీనిపై ఎందుకు విచారణ జరగడం లేదు అర్థం కావడం లేదని, వివేకాను ఆయన కుటుంబం వదిలేసిందని, ఆయన చెక్ పవర్ తీసేసారని మరియు ఆయన కొడుకుకు ఆస్తులు దక్కకుండా ఉండేందుకే వివేకాను హత్య చేసి ఉండవచ్చునే కోణంలో ఎందుకు దర్యాప్తు చేయడం లేదని ఈ అంశాలపై ఇప్పటికే ప్రధాన మంత్రి హోమ్ మంత్రులకు లేఖ రాయడం జరిగిందని, చట్టం, ధర్మం దేవుడిపై నమ్మ కంతో ముందుకెళు తున్నామని దేవుడిపై పూర్తి నమ్మకంతో ఉన్నామని అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.



# ఘనంగా మాన్యం కాన్షీరామ్ జయంతి వేడుకలు




**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద మాన్యం శ్రీ కాన్షీరామ్ జయ ఉత్సవాలు నిర్వహించారు. ముందుగా కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బీఎస్పీ పార్టీ గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ విజయ్ బండల రామాంజనేయులు మాట్లాడుతూ బహుజనులను రా జ్యాధికారానికి దగ్గర చేసినవారు కాన్షీరామ్. బహుజనులను రాజ్యాధికా రానికి దగ్గర చేసినవారు కాన్షీరామ్. 1934 మార్చి 15న పంజాబ్ రాష్ట్రం రోపడ్ జిల్లా కావాస్పూర్ గ్రామంలో జన్మించారు.బీఎస్సీ చదివి రక్షణ శా ఖలో చేరారు.1965లో అంబేడ్కర్ జయంతినాడు సెలవు ప్రకటించాల ని చేపట్టిన ఆందోళనతో ఆయన ఉ ద్యమ జీవితం ప్రారంభమైంది.అంబే డ్కర్ రాసిన కుల నిర్మూలన పుస్త కం స్ఫూర్తితో పీడిత వర్గాల జీవితా ల్ని రాజ్యాధికారం దిశగా తన నా యకత్వంలో ముందుకు నడిపారు. గౌతమ బుద్ధుడు,మహాత్మా జ్యోతి రావు పూలే,ఛత్రపతి సాహూ మహా రాజ్,డాక్టర్ బీఆర్ అంబేడ్కర్,నా రాయణ గురు,పెరియార్ లాంటి వా రిని గురువులుగా భావించారు.వా రి ప్రభావంతోనే 1971లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ,మైనారిటీ,సంక్షేమ సంఘం ఏ ర్పాటు చేశారు.తదనంతరం 1978 లో బ్యాక్వార్డ్ అండ్ మైనారిటీ క మ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బామ్ సెఫ్)ను స్థాపించి అణగారిన వర్గాలలో ఎదిగినవారు తమ వర్గాల అభ్యున్నతికి తోడ్పడే విధంగా కృషి చేశారు.రాజ్యాధికారమే అన్న అంబే డ్కర్ మాటలను ఆదర్శంగా తీసు కొని 1984లో బహుజన్ సమాజ్ పార్టీ స్థాపించారు.బహుజన సమా జాన్ని రాజ్యాధికారం వైపు నడిపిం చడానికి అంబేడ్కర్ చెప్పిన విధంగా ‘బోధించు,సమీకరించు,పోరాడు’సి ద్ధాంతానికి అనుగుణంగా 1983 మార్చి15న ఢిల్లీ నుండి బయలు దే రి.ఏడు రాష్ట్రాల మీదుగా 100 సైకి ళ్ళతో 40 రోజులలో 4,200 కిలో మీటర్లు ప్రయాణించి.ప్రజలను బ హుజన ఉద్యమం వైపు మరల్చిన గొప్ప వ్యక్తి కాన్షీరాం.ఆయన అలుపె రగని పోరాటంతో.ఉత్తరప్రదేశ్లో బ హుజనులు కొన్ని సార్లు అధికారా న్ని హస్తగతం చేసుకోవడమే కాక. దేశంలోని మిగతా ప్రాంతాల్లోనూ గణనీయమైన రాజకీయ శక్తిగా ఎది గారు.ఈ కార్యక్రమంలో కొండన్న, సుధాకర్, రంగమ్మ,అనురాధ,రమేష్,వి జయ్,ఓబులేష్, రంగా, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన కోట ఉత్సవాలు

## - అందరికీ ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్

**గుత్తి –సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలో తొలిసారిగా రెండు రోజులపాటు నిర్వహించిన గుత్తి కోట ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికా రులు,ప్రజల సహకారంతో కార్యక్ర మాలు ఘనంగా జరిగాయని పేర్కొ న్నారు.చుట్టుపక్కల గ్రామాలతో పా టు ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.



# నేటితో ముగయనున్న జనసేన సభ్యత్వ నమోదు



**ఉరవకొండ – సూర్య వాస్తవం:** ఉరవకొండ జనసేన ఇంచార్జ్ గౌతమ్ కుమార్ స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ జనసేన సభ్యత్వ “ఉద్యమి “ నమోదు కార్యక్రమం నేటితో చివరి అయినందున ప్రతి జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, సభ్యత్వ నమోదు చేసుకోవాలి. రానున్న రోజుల్లో జనసైనికులకు వీరమహిళలకు గాని అనుకోని సంఘటన జరిగితే బాధ పడాల్సివస్తుందని జనసేన అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేవలం రూ.400 రూపాయలతో సభ్యత్వం నమోదు తీసుకుంటే రూ 5 లక్షల భీమా సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హరిప్రసాద్, జిల్లా నాయకులు, ఉరవకొండ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ సీనియర్ నాయకులు రాజేష్, రమేష్, దేవేంద్ర బోగేష్ అనిల్, మణి, పాల్గొన్నారు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్'
# ఒక ఫ్యామిలీ సినిమా..

## - అందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది
## .. వింటేజ్ పవర్ స్టార్‌ని చూస్తారు. : కథానాయిక రాశి ఖన్నా



'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాశి ఖన్నా, శ్రీలీల కథానాయికలు. దేవి శ్రీ ప్రసాద్ స్వరకర్తగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి ఎస్. తమన్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్ విశేషంగా ఆకట్టుకొని సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేశాయి. అంచనాలు ఆకాశాన్ని తాకుతున్న వేళ, ఉగాది కానుగా మార్చి 19వ తేదీన 'ఉస్తాద్ భగత్ సింగ్' థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక రాశి ఖన్నా, ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా విశేషాలను పంచుకున్నారు.

**ప్రస్తుతం మీ జీవితం ఎలా ఉంది? ఈ ప్రాజెక్ట్‌లోకి ఎలా వచ్చారు?**
నా జీవితం ఇప్పుడు చాలా బిజీగా ఉంది. నిజం చెప్పాలంటే, పవన్ కళ్యాణ్ గారి సినిమా అనగానే కథ కూడా వినకుండా ఎంతో ఉత్సాహంతో వెంటనే ఓకే చెప్పేశాను. నేను నా మొదటి సినిమా చేస్తున్నప్పటి నుంచే, పవన్ కళ్యాణ్ గారి స్టార్డమ్ గురించి, పవనిజం గురించి విన్నాను. అప్పుడే ఆయనతో కలిసి ఒక్క సినిమా అయినా చేయాలి అనుకున్నాను. 'ఉస్తాద్ భగత్ సింగ్'తో నా కల నెరవేరింది.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
నా పాత్ర పేరు శ్లోక. తను చాలా మోడరన్ అమ్మాయి. సినిమాలో ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంది. నా పాత్రకు కూడా మంచి క్యారెక్టరైజేషన్ ఉంటుంది. నాకు ఇందులో ఒక మాస్ సాంగ్ ఉంది. నాకు డ్యాన్స్ అంటే ఇష్టం కాబట్టి, ఆ సాంగ్ షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాను.

**పవన్ కళ్యాణ్ గారితో పని చేసిన అనుభవం ఎలా ఉంది?**
పవన్ గారు చాలా సింపుల్ పర్సన్, ఎప్పుడూ పుస్తకాలు చదువుతూ కనిపిస్తారు. ఆయనలో ఒక తెలియని అమాయకత్వం ఉంది. మీరు నటి కావాలని ముందే అనుకున్నారా? అని మొదటిరోజే నన్ను అడిగారు. లేదు సార్, నేను ఐఏఎస్ ఆఫీసర్ కావాలనుకున్నానని ఆయనతో చెప్పాను. ఆయన తక్కువ మాట్లాడతారు.. కానీ, ప్రతి మాటలో విలువ ఉంటుంది. నాతో ప్రజా సేవ చేయమని చెప్పారు. పవన్ గారు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారు. ఆయన నుంచి మానవత్వం నేర్చుకున్నాను. ఉస్తాద్ వేడుకలో స్టేజ్ మీద నుంచి పవన్ గారి అభిమానులను చూస్తుంటే, ఆయనను ఒక దేవుడిలా ఆరాధిస్తున్నట్లు అనిపించింది.

**దర్శకుడు హరీష్ శంకర్ గారి గురించి ఏం చెప్తారు?:** హరీష్ శంకర్ గారు చాలా స్మార్ట్. ఆయనకు మాస్ పల్స్ బాగా తెలుసు. సాధారణంగా 120 రోజులు పట్టే షూటింగ్‌ను ఆయన కేవలం 40 రోజుల్లోనే పూర్తి చేశారు. సరిగా నిద్ర కూడా పోకుండా సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. షూటింగ్ సమయంలో సెట్‌లోనే పంచ్ డైలాగ్స్ రాసి ఇస్తుంటారు. హరీష్ గారికి ఓపిక ఎక్కువ. సినిమా పట్ల ఆయన అంకితభావం చూసి చాలా నేర్చుకున్నాను.

**ఇద్దరు హీరోయిన్లు (శ్రీలీల, మీరు) ఉండటం వల్ల స్క్రీన్ స్పేస్ తగ్గుతుందని అనిపించలేదా?**
మా ఇద్దరికీ కలిసి సన్నివేశాలు లేవు. ప్రతి పాత్ర దేనికదే ప్రత్యేకంగా ఉంటుంది. నా పాత్రలో కూడా మంచి వేరియేషన్స్ ఉంటాయి.

**పవన్ కళ్యాణ్ గారి డేట్స్ కి తగ్గట్టుగా మీరు డేట్స్ ఇవ్వాలి కదా.. ఏమైనా ఇబ్బంది పడ్డారా?**
పవన్ కళ్యాణ్ గారి షెడ్యూల్స్ ఎలా ఉంటాయో చెప్పలేమని హరీష్ గారు ముందే చెప్పారు. అందుకు తగ్గట్టుగా నేను అడ్జస్ట్ చేసుకుంటాను అని చెప్పాను. కొన్నిసార్లు పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటల షిఫ్టులు కూడా పని చేశాను.

**మైత్రి మూవీ మేకర్స్ గురించి?**
సినిమా కోసం ప్రాణం పెట్టే నిర్మాతలు వాళ్ళు. బడ్జెట్ విషయంలో రాజీ పడరు. దర్శకుడికి పూర్తి స్వేచ్ఛ ఇస్తారు. మైత్రి బ్యానర్ లో పని చేసే వాతావరణం చాలా బాగుంటుంది. ఆ బ్యానర్ లో మరిన్ని సినిమాలు చేసే అవకాశం రావాలని కోరుకుంటున్నాను.

**'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా ఎలా ఉండబోతుంది?**
'గబ్బర్ సింగ్' లాగే ఈ సినిమా కూడా చాలా ఎంటర్టైనింగ్‌గా ఉంటుంది. ఇది ఒక ఫ్యామిలీ సినిమా, అందరూ కలిసి థియేటర్‌లో చూడొచ్చు. ఉగాది పండుగ సమయంలో వస్తున్న ఈ సినిమా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. వింటేజ్ పవన్ కళ్యాణ్ గారిని చూస్తారు.

**మీ భవిష్యత్తు ప్రాజెక్టుల గురించి చెప్పండి?**
ప్రస్తుతం హిందీలో అక్షయ్ కుమార్ గారితో ఒక సినిమా, 'ఫర్జీ 2' షో చేస్తున్నాను. అమెజాన్ సిరీస్ లో ఒక పంజాబీ పోలీస్ క్యారెక్టర్ చేస్తున్నాను, అందులో నా డైలాగ్స్ అన్నీ పంజాబీలోనే ఉంటాయి. తమిళ్ లో 'రౌడీ అండ్ కో' చేస్తున్నాను. తెలుగులో కూడా కొన్ని కథలు వింటున్నాను.







# ఛాంపియన్స్ సిన్నర్, సబలెంక

## ఇండియానా వెల్స్ టెన్నిస్ టోర్నీ

**న్యూయార్క్:** ఇండియానా వెల్స్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను 2వ సీడ్, జెన్నిక్ సిన్నర్(ఇటలీ), మహిళల సింగిల్స్ టైటిల్‌ను అర్యానా సబలెంక(బెలారస్) కైవసం చేసుకున్నారు. ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్లో సిన్నర్ 7-6(8-6), 7-6(7-4) తో డానియేల్ మెద్వదెవ్(రష్యా)ను ఓడించాడు. రెండు సెట్‌లను టైబ్రేకర్‌లో చేజిక్కించుకున్నా.. మెద్వదెవ్ నుంచి సిన్నర్‌కు చివరి పాయింట్ వరకు చెమటోడ్చాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో సిన్నర్ 28మ్యాచ్ విన్నింగ్ పాయింట్లతోపాటు 10 ఏస్‌లను సంధించాడు. అలాగే పర్ఫెక్ట్ నెట్ పాయింట్లు 10కి 10పాయింట్లు సాధించాడు. దీంతో ఆరుసార్లు ఎటిపి1000 మాస్టర్స్ టైటిళ్లు కైవసం చేసుకున్న మూడో ఆటగాడిగా సిన్నర్ రికార్డుల్లోకెక్కాడు. ఇంతకుముందు నొవాక్ జకోవిచ్(సెర్బియా), రోజర్ ఫెదరర్(స్విట్జర్లాండ్) మాత్రమే ఆరేసిసార్లు ఈ టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. ఇక మహిళల సింగిల్స్ టైటిల్‌ను టాప్‌సీడ్ అర్యానా సబలెంక కైవసం చేసుకుంది. ఫైనల్లో సబలెంక 3-6, 6-3, 7-6(8-6)తో కజకిస్తాన్‌కుచెందిన ఎలైనా రైబకినాను ఓడించింది.

ఈ మ్యాచ్‌లోనూ టాప్‌సీడ్‌కు రైబకినా నుంచి గట్టి పోటీ ఎదురైంది. ముఖ్యంగా నిర్ణయాత్మక మూడో, చివరి సెట్‌లో ప్రతి పాయింట్ సాధించేందుకు సబలెంక చెమటోడ్చాల్సి వచ్చింది. బెలారస్‌కు చెందిన ఒక క్రీడాకారిణి వరుసగా రెండోసారి ఎటిపి 1000 టైటిల్‌ను సాధించడం ఇదే తొలిసారి కాగా.. సబలెంక కెరీర్‌లో ఇది 23వ మేజర్ టైటిల్.

## బిసిసిఐ వార్షిక వేడుకలలో రాష్ట్ర క్రికెటర్లపై అవార్డుల జల్లు

**(విశాఖ) :** క్రికెట్ రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన బిసిసిఐ వార్షిక అవార్డుల-2026 వేడుక నిన్న (ఆదివారం) ఢిల్లీలో అత్యంత వైభవంగా జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ దిగ్గజాలు పాల్గన్న ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) క్రీడాకారులు తమ అసాధారణ ప్రతిభతో మెరిశారు.

ముఖ్యంగా భారత మహిళా క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ తన సుదీర్ఘ క్రీడా ప్రయాణానికి గుర్తింపుగా ప్రతిష్టాత్మక 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' పురస్కారాన్ని అందుకున్నారు. ఐసిసి చైర్మన్ జై షా చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించడం ఆంధ్ర క్రికెట్‌కు గర్వకారణమైన క్షణంగా నిలిచిందని ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని , సెక్రటరీ సనా సతీష్ బాబు హర్షం వ్యక్తం చేశారు.

ఈ వేడుకలో ఆంధ్ర క్రికెటర్లు పలు కీలక విభాగాల్లో అవార్డులను కైవసం చేసుకున్నారు. శ్రీ చరణి 'ఇంటర్నేషనల్ బెస్ట్ డెబ్యూ క్రికెటర్' అవార్డును గెలుచుకోగా, అండర్-19 వరల్డ్ కప్ విజేత జట్టు సభ్యురాలు మహమ్మద్ షబ్నం ప్రత్యేక అవార్డుతో సత్కరించబడ్డారు. ఈ కార్యక్రమంలో ఐసిసి చైర్మన్ జై షా, ఏసీఏ సెక్రటరీ సనా సతీష్ బాబు, ఇతర ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గని విజేతలను అభినందించారు.

ఆంధ్ర క్రికెటర్ల ఘన విజయంపై. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని , సెక్రటరీ సనా సతీష్ బాబు మాట్లాడుతూ .... "మా ఆంధ్ర క్రికెటర్లు జాతీయ స్థాయిలో ఇలాంటి గొప్ప పురస్కారాలతో సత్కరించబడడం మాకు అపార గర్వకారణం. వారి అంకితభావం, కఅషితో రాష్ట్ర కీర్తిని దశదిశలా చాటారు" అని వారు పేర్కొన్నారు. విజేతలందరికీ హఅదయపూర్వక అభినందనలు తెలుపుతూ, రాష్ట్రం నుండి మరిన్ని క్రికెట్ ప్రతిభలను వెలికితీసేందుకు ఏసీఏ నిరంతరం కఅషి చేస్తుందని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# బీసీల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**- వై.నాగేశ్వరరావు యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, డీసీఎంఎస్ చైర్మన్**



**నంద్యాల-సూర్య వాస్తవం :** నంద్యాల జిల్లా బేతంచర్ల మండలంలో ఆదివారం జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బేతంచెర్ల పట్టణం నందు బిసిల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యువజన సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ జిల్లా అధ్యక్షులు కురుమూర్తి, జిల్లా కార్యదర్శి సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ అంజి, వెంకటేశ్వర్లు, రాముడు, చంద్ర, నాగరాజు, రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు, చిన్న జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు బిసిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిసిలకు అట్రాసిటీ చట్టం తీసుకుని రావడం జరిగింది. అలాగే బిసి కులగనణ చేపట్టి బిసి లకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి బిసిల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే బిసి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి కూడ జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేస్తున్న జాతీయ బిసి సంక్షేమ సంఘం బేతంచెర్ల మండలంలో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పెద్ద ఎత్తున పటిష్టం చేయడానికి నిర్ణయం తీసుకుని ఇప్పటివరకు పోరాటం చేస్తు దేశం రాష్ట్రం జిల్లా మండలం గ్రామం స్థాయిలో బీసీ కమ్యూనిటీల ద్వార బిసిల చేతి వృత్తుల ద్వారా ఈ దేశానికి సంపదను అందిస్తున్నాము.. కాని బిసిల బ్రతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయి. జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అనేక పోరాటాలు చేయడం జరిగిందని పోరాటాల ఫలితం గానే విద్యలో రాజకీయాల్లో సామాజికంగా ఆర్థిక పరంగ కొన్ని వెసులుబాటులైతే లభించాయి కాని బిసి లకు కేంద్ర స్థాయిలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.

**బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి, మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోట కల్పించాలి..**

పదోన్నతుల్లో బిసి లకు రిజర్వేషన్లు కల్పించాలి. ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో బిసి విద్యార్థులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి... స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 34 రిజర్వేషన్లు కల్పించడం,బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ గారికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, బిసి మంత్రి సవితమ్మ కి తెలుగుదేశం పార్టీ మంత్రులకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. బిసి భవనాల గత ప్రభుత్వంలో ఆగిపోయిన వాటిని పునర్నిర్మానం చేపట్టడం, బిసి విద్యా ర్థులకు కార్పొరేట్ కు ధీటుగ బిసి విద్యార్థులకు ప్రభుత్వమే ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు అయన తెలిపారు.

# సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం :** కలెక్టరేట్లోని కోర్టు హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరిం చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాల్ నందు జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి, ఏడి సర్వే భరత్ కుమార్, జిఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, డ్వామా పిడి వెంకటరత్నం ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ ఎస్ గ్రీవెన్స్‌పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించినమండలాలను, గ్రామాలను పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 346 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

రామసముద్రం మండలం,నారిగానిపల్లి గ్రామ ప్రజలు మా గ్రామంలో ఏర్పాటు చేయవలసినటువంటి ప్రభుత్వ ఆసుపత్రిని, మా గ్రామంలో కాకుండా ప్రస్తుతం కమ్మవారి పల్లిలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నందున, దాన్ని పరిశీలించి నారిగానిపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. బి.కొత్తకోట, స్థానిక బజారు వీధిలో కాపురం ఉన్నటువంటి బి. దినకర్ కుమార్ అనారోగ్యం కారణంగా నడవలేని పరిస్థితిలో ఉన్నందున, క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ వేలూరులో చికిత్స చేయించుకున్నాను. ప్రస్తుతం లేవలేని పరిస్థితిలో మంచానికే పరిమితమైనని జీవనా ధారం లేకపోవడంతో భార్యా పిల్లలను పోషించుకోవడం కష్టంగా ఉన్నదని ప్రభుత్వం నుంచి వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీని సమర్పించు కున్నారు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బి.మనోహర్. నాకు వైకల్యం ఉండి నడవలేని పరిస్థితిలో ఉన్నాను. గతంలో మంజూరైన నా వైకల్య పెన్షన్ ప్రస్తుతం నిలిపి వేయబడింది. దయచేసి నా పరిస్థితిని పరిశీలించి నాకు వైకల్య పెన్షన్ మళ్లీ మంజూరు చేసి న్యాయం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యల పరిష్కా రానికి జిల్లా కలెక్టర్‌కి వివిధ రకాల అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుకార్ల వల్ల రద్దీ... కానీ
# కొనసాగుతున్న గ్యాస్ సరఫరా




**కనేకల్ -సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా కనేకల్ పట్టణంలో ఇటీవల గ్యాస్ సరఫరా నిలిచిపోయిందనే పుకార్లు సామాజిక మాధ్యమాలు, కొంతమంది వ్యక్తుల ద్వారా వ్యాప్తి చెందడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. అయితే ఈ వార్తలను పూర్తిగా ఖండిస్తూ స్థానిక గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, పోలీసులు స్పష్టమైన ప్రకటన చేశారు. కనేకల్ పట్టణంలోని సుధీర్ సాయి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గ్యాస్ సిలిండర్ల సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా సాధారణంగా కొనసాగుతోందని వారు తెలిపారు.గ్యాస్ సరఫరా నిలిచిపోయిందనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఏజెన్సీ నిర్వాహకులు పేర్కొన్నారు. పుకార్ల ప్రభావంతో ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో వినియోగదారులు గ్యాస్ సిలిండర్ల బుకింగ్ చేసుకోవడానికి ప్రయత్నించారని తెలిపారు. దీంతో ఏజెన్సీ కార్యాలయం వద్ద ఒకేసారి ఎక్కువ మంది రావడంతో కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అయితే అది సరఫరా లోపం వల్ల కాదని, కేవలం అపోహల కారణంగా ఏర్పడిన పరిస్థితి మాత్రమేనని వివరించారు.ఇదిలా ఉండగా స్థానిక పోలీసులు కూడా ఈ అంశంపై స్పందించారు. ప్రజలు నిరాధారమైన పుకార్లను నమ్మి అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. కనేకల్ ప్రాంతంలో గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగుతోందని, ఎలాంటి కొరత లేదా నిలిపివేత జరగలేదని స్పష్టం చేశారు. పుకార్లను వ్యాప్తి చేసే వ్యక్తులపై అవసరమైతే చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు మాట్లాడుతూ, బుకింగ్ చేసిన ప్రతి వినియోగదారునికి సాధారణ విధానంలో వారి ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేస్తున్నామని తెలిపారు. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతోందని, వినియోగదారులు అవసరానికి అనుగుణంగా మాత్రమే బుకింగ్ చేసుకోవాలని సూచించారు. పుకార్లను నమ్మి ఒకేసారి పెద్ద సంఖ్యలో బుకింగ్ చేయడం వల్ల అనవసర రద్దీ ఏర్పడుతుందని చెప్పారు. అంతేకాకుండా ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే నిర్ధారణ లేని సమాచారాన్ని నమ్మకూడదని, ఏదైనా సందేహం ఉంటే నేరుగా గ్యాస్ ఏజెన్సీ లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రజలు సహకరిస్తే సరఫరా వ్యవస్థ మరింత సజావుగా కొనసాగుతుందని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు. మొత్తానికి కనేకల్ ప్రాంతంలో గ్యాస్ సిలిండర్ల సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా సాధారణంగా కొనసాగుతోందని అధికారులు మరోసారి స్పష్టం చేశారు. ప్రజలు పుకార్లకు లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## పేదలకు సేవ చేయడమే
# రాస్ ముఖ్య లక్ష్యం

**- పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ**
**- రాస్ ప్రెసిడెంట్ వలిబాషా**





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** దాతల సహకారంతో పేదలను ఆదుకోవడమే రూరల్ అవేర్నెస్ సేవా సంస్థ ఉద్దేశమని రాస్ ప్రెసిడెంట్ వలి భాష అన్నారు. ఎన్నారై దాత కాజా హుస్సేన్ సహకారంతో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లింలకు సోమవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ముఖ్యంగా వీరబల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బొక్కలగడ్డ , కొత్తపేట ప్రాంతాలలోని పేదలకు రంజాన్ తోఫా అనగా 5 కేజీల బియ్యం నూనె కిలో సేమియా గోధుమపిండి చింతపండు తెల్ల గడ్డలు మిరప్పొడి ధనియాల పొడి చక్కర బిర్యానీ మసాలా పొట్లం ఇలా సరుకులను అందజేయడం జరిగిందన్నారు అంతే కాకుండా వాటితో పాటు ప్రతి ఒక్కరికి 210 నగదు కూడా అందజేయడం జరిగింది. వీరబల్లి లోని రూరల్ అవేర్ నెస్ సేవా సంస్థ ..రాస్ దాతల సహాయంతో పేదలను ఆదుకుంటూ ముందుకు పోవడం చాలా ఆనందం గా ఉందని ఎన్నారై దాత అన్నారు . ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది ముస్తఫ శిర ,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హుండీల ద్వారా శ్రీ ఈశ్వరి దేవి మఠం ఆదాయం రూ.5 లక్షలు



**బ్రహ్మంగారిమఠం -సూర్య వాస్తవం :** జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి మఠం నందు శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండీలలోని కానుకలు లెక్కింపు ప్రక్రియను మఠాధిపతులు శ్రీ వీరశివకుమారస్వాములవారి సమక్షంలో శ్రీ ఈశ్వరి దేవి మఠం ప్రాంగణంలో లెక్కించగా 5 లక్షల 9వేల 71 రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో తనిఖీ అధికారి జనార్ధన్ బ్యాంకు అధికారి తదితర ప్రభుత్వ అధికారుల సంయుక్త పర్యవేక్షణలో, శ్రీ ఈశ్వరీమాత మహిళా సేవ బృందం తదితర భక్తులు మరియు మఠం సిబ్బంది ఉన్నారు.

# లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు



**వేంపల్లె -సూర్య వాస్తవం :** పులివెందుల ఎస్డీపీఓ ఆదేశాల ప్రకారం వేంపల్లె సీఐ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని లాడ్జీలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో ఎస్ఎన్ఆర్ లాడ్జ్, మధు రెడ్డి వేడుకల హాల్ మరియు పట్టణంలోని ఇతర లాడ్జీలను పరిశీలించారు. లాడ్జీ రిజిస్టర్లు, అతిథుల నమోదు వివరాలు, భద్రతా ఏర్పాట్లు, అనుమానాస్పద కార్యకలాపాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించబడింది. ఈ కార్యక్రమంలో సీఐ.నరసింహులు , ఎస్సైలు, ఆర్కే వ్యాలీ, చక్రాయపేట సిబ్బంది పాల్గొన్నారు. లాడ్జీ యజమానులకు భద్రతా మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది.పోలీస్ అధికారులు తెలిపారు, ప్రజల భద్రత కోసం ఈ తరహా ఆకస్మిక తనిఖీలు తరచూ నిర్వహిస్తామని, నగరంలో శాంతి భద్రతను కాపాడడంలో ఇది ముఖ్యమైనదని తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కలెక్టరేట్లో ఘన నివాళి

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం మదన పల్లి జిల్లా కలెక్టరేట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో పాటు ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు,వెనుకబడిన తరగ తుల సంక్షేమ అధికారి ఇంచార్జ్ తేజస్విని, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో పాటుఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మసూదన్ రావు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, నాయకులు తదితరులు ఘన నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా రాజధాని అమరావతిలో శాఖమూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించగా, కార్యక్రమన్ని లైవ్ ద్వారా వర్చువల్ విధానంలో వీక్షించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని రూ.150 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టు తలపెట్టగా, 6.80 ఎకరాల స్థలంలో మొదటి దశ పనులు పూర్తి అయ్యా యి. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం 6 నెలల్లోనే రికార్డు స్థాయిలో పనులు చేపట్టి 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. అమర జీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాటం చేసిన ఆద్యుడని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడని, ఆయన త్యాగ ఫలితమే, కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం 1953 అక్టోబర్ 1 న ఏర్పడిందన్నారు. అనంతరం, తెలంగాణ ప్రాంతంలో తెలుగు మాట్లాడే





జిల్లాలను కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ తదితర ఆశయాల కోసం జీవితాంతం కృషిచేసిన మహ నీయుడన్నారు. ఇటువంటి మహనీయుల జీవితం నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో, దేశ భక్తితో మెలగాలని కోరారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా పి జి ఆర్ ఎస్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందుగా మదనపల్లి పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మదనపల్లి తాసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి,ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ.. అప్పట్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం వరుసగా 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి, చివరికి జాతి కోసం ప్రాణాలర్పించిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. దేశంలోని భాషా ప్రయుక్త రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచిన ఆయన మన తెలుగువారని చెప్పుకోవడం గర్వకారణం అన్నారు. అంతటి మహోన్నత, స్వాతంత్ర్య సమర యోధులు శ్రీ అమరజీవి త్యాగాన్ని తెలుగువారందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత మహనీయుల త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మదనపల్లి తహశీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి ,మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల, జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు కలెక్టరేట్ సిబ్బంది, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇంచార్జ్ తేజస్విని, మదనపల్లి ఆర్ ఐ,ఆర్యవైశ్య ప్రెసిడెంట్ బి.జె. పాండు, ఆర్యవైశ్య యూత్ ప్రెసిడెంట్ ఏలంపల్లె ప్రశాంత్,వాసవి ట్రస్ట్ మకం ప్రకాష్, నరసీపురం దివాకర్, దేవతా సతీష్, డాక్టర్ పి.వి.ఆర్ గుప్తా, డాక్టర్ ప్రసాద్ గుప్తా, వి. వి కృష్ణారావు,గార్ల చంద్ర మౌళి,పి.సరళ,కుసుమ కుమారి తదితర ఆర్యవైశ్య సంఘ నాయకులు, విద్యార్థినిలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం చరిత్ర మరువదు

- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్
- ఏపిఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం
- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఘన నివాళి

**కుప్పం -సూర్య వాస్తవం :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఆయన125 వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర జీవి పొట్టి శ్రీరాములు ఆత్మ త్యాగం భారత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రత్యేక రాష్ట్రం ద్వారా సాధించిపెట్టి తను ఆత్మార్పణం చేసుకున్న మహనీయ వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు.అంతకు ముందు కుప్పంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు టిడిపి నేతల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్లతో పాటు టీడీపీ నేతలు మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు డాక్టర్ కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్లు జాకీర్, దాము, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, ఇతర సీనియర్ నేతలు పి. గోపినాథ్, డాక్టర్ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, శివ, మంజునాథ్, ఆర్యవైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.



# పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దాం




**పులివెందుల - సూర్య వాస్తవం :** మహానుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని, పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని పులివెందుల పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా పులివెందుల పూల అంగళ్ళ వద్ద, ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మరియు ఆర్య వైశ్యులు వైసిపి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుని త్యాగం ఈనాటికీ మనకు స్ఫూర్తి. మహాత్మ గాంధీజీ అడుగుజాడల్లో నడచి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్న ఆయన జీవితంలో ఎన్నో పోరాటాలు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం, ముఖ్యంగా తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం సాధించడం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారు. ఆ అమరజీవిని స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ చంద్రమౌళి, శ్రీరాములు, పద్మనాభ రెడ్డి, సుబ్బయ్య, రవి, బ్యాటరీ ప్రసాద్, విజయ్, బండల మురళి, ఈశ్వరయ్య, కొంగనపల్లి రవి, ఆర్యవైశ్యులు కొత్త రవికుమార్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో...** పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ ఇంచార్జి వై ఎస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ సి.మునికుమార్ మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో అమర జీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన మహనీయుడు. ఆయన 1901 మార్చి 16న మద్రాసులో జన్మించారు. గాంధేయవాదిగా, ఉద్యమ నేతగా ప్రజల హృదయాల్లో నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో కౌన్సిల్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



**గుత్తిలో....** గుత్తి పెన్షన్ భవనంలో సోమవారం ఉదయం అమర జీవి పొట్టి శ్రీరా ములు 125వ జయంతి పెన్షనర్స్ అ సోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ,కో శాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆ ధ్వర్యంలో నిర్వహించారు.కోశాధి కారి జెన్నే కుల్లాయిబాబు,సెక్రెటరీ రామ్ మోహన్ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివా ళు లర్పించారు. జాయింట్ సెక్రెటరీ ల క్ష్మి నారాయణ రెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధ న కోసం ఆమరణ దీక్ష చేసి,ప్రాణాల ర్పించి,అమరజీవి యైన మహాపు రుషుడు.వీరు ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యామాలలో పా ల్గొనడం వల్ల మూడు సార్లు జైలు శిక్ష అనుభవించాడు.మద్రాసు రాజ ధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం మద్రాసులో నిరాహార దీక్ష ప్రారంభించారు.58 రోజులు ఒక మనిషి ఆహారం తీసుకోకుండా దీక్ష చేస్తుంటే ఎవరికి జాలి దయ కలగలేదు.టంగుటూరి ప్రకాశం పంతులు మద్దత్తు ప్రకటించారు అని కోశాధికా రి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసి డెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కు ల్లాయిబాబు,సెక్రెటరీ రామ్ మోహ న్,నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారా యణ శెట్టి,లక్ష్మి నారాయణ రెడ్డి,దే వదాస్, విజయ భాస్కర్ రెడ్డి,నరసిం హులు, ఓబులేసు మొదలగు వారు పాల్గొన్నారు.



**కదిరిలో..** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకొని కదిరి పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద నున్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలని 58 రోజులు పాటు నిరాహార దీక్షలు చేపట్టి తన ప్రాణాలను సైతం బలిదానం చేశారని పేర్కొన్నారు, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి ఆయన చేసిన కృషి ఎన లేనిదని తెలుగు రాష్ట్రాలు కాక యావత్తు భాషా ప్రవయుక్త రాష్ట్రాలు సైతం ఆయనను స్మరించుకునే విధంగా చిరస్మయుడు అయ్యాడని ప్రశంసించారు, కాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని లో 58 అడుగుల ఎత్తుగల కాంస్య విగ్రహాన్ని ప్రారంభించారని తెలిపారు, ఆయన పోరాట పటిమకు నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీవీఎస్ శర్మ, ఆర్యవైశ్య సంఘం మరియు అనుబంధ సంఘాల సమైక్య, కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# రోగుల బాధలు చూడలేకపోయా!

- మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రమణ
- అనంతపురం జీజీహెచ్‌కు 60 స్టీల్ స్టూళ్ల వితరణ
- సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్ఎంఓ డాక్టర్ హేమలతకు అందజేసిన దాత
- దాతను సన్మానించిన ఆస్పత్రి అధికారులు



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం:** 'ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడిగా పలుమార్లు అనంత పురంలోని పెద్దాస్పత్రికి వచ్చా. ఇక్కడ రోగులు, వారి సహాయకులు కూర్చో నేందుకు సరైన సౌకర్యాలు లేవు. కొందరు నిలబడలేక నరక యాతన అనుభవిస్తుంటే, మరి కొందరు చెట్ల కింద గంటలకొద్దీ నిరీక్షించే దృశ్యాలు చూడలేకపోయా. ఆస్పత్రికి నా వంతు ఏదైనా చేయాలనుకుంటే తొలుత రోగులు, వారి సహాయకులు కూర్చోనేందుకు వీలుగా చైర్లు గానీ, స్టూళ్లు గానీ అందించాలనుకున్నా. అందుకే ఈ రోజు 60 స్టీల్‌తో తయారు చేసిన స్టూళ్లు కొనుగోలు చేసి ఆస్పత్రికి తెచ్చా. వాటిని సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలతకు అందజేశా. ఈ రోజు నాకు ఎంతో సంతోషంగా ఉంది' అంటూ అనంతపురంలోని మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రమణ అన్నారు. తన భార్య దివంగత మీనాక్షమ్మ పేరుతో ఏర్పాటు చేసిన ఫౌండేషన్ తరఫున వాటిని అందించడం ఆనందంగా ఉందని ఆయన వివరించారు. ప్లాస్టిక్ అయితే త్వరగా పాడైపోతాయి. అందుకే స్టీల్ తో తయారు చేసిన స్టూళ్లను కొనుగోలు చేసి తెచ్చానంటూ పేర్కొన్నారు. దీనిపై సూపరింటెండెంట్ మల్లీశ్వరి స్పందిస్తూ.. దాత రమణను అభినందించారు. ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత మాట్లాడుతూ... దాత రమణను మనస్సున్న మారాజుగా అభివర్ణించారు. తాము ఆస్పత్రి అభివృద్ధికి ఎప్పుడేం అడిగినా కాదనుకుండా ముందుకొచ్చే రమణకు ఎంతగానో రుణపడి ఉన్నామన్నారు. ఆయన సేవలను ఆమె కొనియాడారు. అనంతరం దాత రమణను పూలమాలలు, శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో చిన్న పిల్లల డాక్టర్ ప్రణీత్, ఐసీపీఎస్ డీసీపీఓ మంజునాథ్, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.